Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 31-8-42 * No. 144

గాంధి, కాంగ్రెసు కార్యసంఘ సభ్యుల ఆరోగ్యం

తృప్తికరంగవుందని బొంబయిప్రభుత్వప్రకటన

నాయకులకు అన్ని సౌకర్యములు ఇవ్వబడుచున్నవి

బొంబాయి, ఆగస్టు 30:—

నిర్బంధమునందున్న గాంధిమహాత్మునియొక్కయు భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యుల ఆరోగ్యము ఇతరవిషయములుగురించి బొంబయి దొరతనమువారు నేడిలీతిగా ఒక ప్రకటనచేశారు.

"గాంధిగారు ఒక ప్రత్యేకగృహములో యుంచబడి వున్నారు. ఆయనకు కావలసిన ఆహారపదార్థములను వారి సౌఖ్యమునకు కావలసిన సౌకర్యముల నన్నిటిని అధికారులు వారికి సమకూరుస్తున్నారు. గాంధిగారి భార్య శ్రీమతి కస్తూరిబాయిగారున్ను గాంధిగారి స్వంతడాక్టరున్ను వారి సహచరులు కూడా కొందరు వారివద్ద వున్నారు.

భారతకాంగ్రెసు కార్యసంఘ సభ్యుల కందరికి కూడా తగిన బసలు యేర్పాటుచేయబడెను. వారికి కావలసిన సదుపాయముల నన్నిటిని అధికారులు చేస్తున్నారు. ఇండియను మెడికలు సర్వీసుకు చేరిన ఒక ఆఫీసరును వీరినిమిత్తము ప్రత్యేకముగా యేర్పాటుచేశారు.

వీరి కందరికిన్నికూడా వార్తాపత్రిక లివ్వబడుచున్నవి. వీరు స్వంత విషయములను గురించి తమ కుటుంబములవారితో వుత్తర ప్రత్యుత్తరములను జరుపుకొనుటకు కూడా అవకాశములు కలుగజేయబడినవి. వీరందరున్ను ఆరోగ్యముగానే వున్నారు.

నాన్‌చాంగ్‌వద్ద చీనాసేనలు

లియంటాంగును చీనావారు తిరిగి పట్టుకొనిరి

తూర్పుచీనాలో చీనాసేనల విజయము

చంకింగు, ఆగస్టు 31:—

చీనా సైనికాధికారులు ఆదివారము రాత్రి ఈక్రింది ప్రకటన గావించిరి:—

తూర్పుచీనాయందలి కయాంగ్సీ రాష్ట్రములో జపానువారిని తరుముచున్న చీనా సైనికులు రాష్ట్రరాజధానినగరమగు నాన్‌చాంగుపరిసరములదగ్గరకు వచ్చియున్నారు. నాన్‌చాంగ్‌కును, లియాంగ్‌కయాయికును 12 మైళ్లు దక్షిణముననున్న లియంటాంగును చీనా సేనలు తిరిగి పట్టుకొనెను.

వకియంగులో చీనావారి పురోగమనం

ప్రక్క రాష్ట్రమగు చకియంగులో, తూర్పుగాముందుకుపొచ్చుకొనిపోవుచున్న చీనాసేనలు తామిటీవల పట్టుకొనియుండిన చూషియెరుదాటి 20 మైళ్లు ముందుకువెళ్లిరి. జపానువారిపోటుకు పూర్వము తామాక్రమించుచుండిన ప్రదేశము లన్నిటిని చీనావారు మరల పట్టుకొనుచుండుటచే చకియంగ్-కయాంగ్సీ యుద్ధమునిమిత్తి కాచ్చుచున్నదని ఒకగొప్ప చీనాసైనికాధికారి చెప్పెను.

చీనా విజయము: లండన్ పైమ్సు వ్యాఖ్య

లండను, ఆగస్టు 31:—

చెకియాంగ్ రాష్ట్రమునందలి ముఖ్యమైన నాశ్రయములను చూషియను, లిషుయైలను చీనావారు తిరిగి పట్టుకొన్నందులకు సంతోషము వెలిబుచ్చుచు లండన్ టైమ్సుపత్రిక సోమవారమునాడు ఈ క్రింది విధముగా వ్రాయుచున్నది:—

నాల్గు సంవత్సరములపైగా యుద్ధము చేయుచున్నను చీనావారి శక్తిసామర్థ్యములు తగ్గలేదనుట కివి నిదర్శనములు. ఈ ప్రదేశములు మిత్రమండలివారివి. వీనినుండి జపానుపై దాడి గావింపవచ్చును.

మొదట జపానువారికి జయములు కలిగెను. కాని షరాజయములతోను, పలాయనములతోను యుద్ధ మంతమైనది. జపానువారి బలహీనత వ్యక్తమగుచునే యున్నది. ఏమి చెప్పినను ఆదిదాగదు. లేనిచో తమచేతులలోనుండిన ముఖ్య రైల్వేనువారు వదలి వెళ్లెదరా? తమకును, తమశత్రువులకును గూడ అత్యంతముఖ్యమైన విమానాశ్రయములనువదలివెళ్లెదరా? హంకో-కాంటను రైల్వే నంతటిని పట్టుకొనుట జపానువారి సంకల్పమై యుండెను. చీనావారి పట్టుదల వలన ఈసంకల్పము భగ్నమయ్యెను.

ఇటీవల కొన్నిమాసములనుండియు చీనావారికి అమెరికా విమానములు తోడ్పడుచుండెను. అమెరికా సహాయము రాకపూర్వము ఆకసములో జపానువారు యథేచ్ఛగా విహరించుచుండిరి. ఇప్పుడు వారు గట్టిదెబ్బలు తినవలెను లేదా విమానము లత్యవసరమగు స్థలములనుండి వారు విమానసహాయము లెప్పించుకొనవలెను. తూర్పు చీనాను వశపరుచుకొను సంకల్పమును ప్రస్తుతమువారు మానినను ఈ రంగము విషయమై వారు అశ్రద్ధ చేయజాలరు. ఈ రంగములో వారి కింకను విశేషనష్టములు కలుగుతూనేయున్నవి. ఈ రంగము విషయమై మనముగూడ అశ్రద్ధచేయజాలము. పెసిఫిక్‌లో జపానుపై దాడిచేయు సమయమువచ్చినప్పుడు చీనాయందలి స్థావరములు మన కత్యంతావసరములై యుండును.

కాంగ్రెసు సభ్యులు హాజరగుటకు అవకాశము

కేంద్రశాసనసభల సమావేశం విషయమై రాజప్రతినిధికి సర్దారు శాంతసింగు సూచన

ఢిల్లీ, ఆగస్టు 30:—

సర్దారు శాంతసింగుగారు రాజప్రతినిధికి యీరీతిగా వక వుత్తరమును వ్రాశారు.

"భారత అసెంబ్లీసభలకు అసెంబ్లీ సభ్యులైన కాంగ్రెసువారందరున్నుకూడా హాజరుకావలెను. ఇందుకు మీ రన్నిసౌకర్యములను కలుగజేయవలెను. ఇపుడు మీరు ధైర్యముతో మీ రాజనీతిజ్ఞతనువెల్లడి చేయుట ముఖ్యావసరము.

ప్రస్తుత పరిస్థితులను గూర్చి అసెంబ్లీలో జరుగనున్న చర్చ్యయథార్థమైనదిగా వుండవలెను. ఈ సభలకు కాంగ్రెసువారు రాకపోతే తక్కిన సభ్యులు చేసే నిర్ణయమును ప్రజలు లెక్క చెయ్యరు. యువకులకు ఆగ్రహ మధిక మవుతుంది. వారి నిర్ణయమునుగురించి యెగతాళిచేయడానికి వారికొక కారణముకూడా కలుగుతుంది. మీరు సౌకర్యములను కలిగించినప్పటికిన్ని కాంగ్రెసుపార్టీవారు వస్తారన్న నమ్మకము నాకులేదు. మీరు సౌకర్యములను కలిగించినప్పటికిన్ని కాంగ్రెసుపార్టీవారు రాకపోతే దొరతనమువారి ప్రతిష్ఠ అధికమవుతుంది. కాంగ్రెసువారు నిందార్హులవుతారు.

జయాపజయాలు

రాబోవు సంవత్సరం నిర్ణయమగును

యుద్ధవార్షికోత్సవం సందర్భమున బ్రిటిష్‌పత్రికల యుద్ధసమీక్ష

లండను, ఆగస్టు 30:—

యుద్ధమారంభమైనదాము సంవత్సరములు పూర్తియైనవి. నాలుగవ సంవత్సరం ప్రారంభమైనది. సండే అబ్జర్వరు పత్రిక యిట్లు వ్రాయుచున్నది.

రాబోవు సంవత్సరం జరిగే యుద్ధంలో జయాపజయములు నిర్ణయము కాగలవు. అమెరికాలోను ఇంగ్లాండులోను జర్మనునాజీలు యుద్ధంచేయుటకు స్థిరసంకల్పులై యున్నారు. ఏ జాతికైనను గుండెధైర్యం చెడినప్పుడు, యెంత యుద్ధసాధన సామగ్రియున్నప్పటికిన్ని ఆ జాతి తప్పక ఓడిపోగలదు. జర్మనీకి యంత్రాగారములలో కావలసిన యుద్ధసామగ్రులు ఎడతెగకుండా సప్లయి అగుచున్నవి. కాని ప్రజల ధైర్యం భగ్నమైతే ఇవి అన్నియును ఎందుకూ పనికిరావు.

సండే ఎక్స్‌ప్రెస్ పత్రిక యిట్లు వ్రాయుచున్నది:

బ్రిటిషువారు గంగవెర్రు లెత్తినట్లుగా వీరావేశంతో లేరు. కాని, బ్రిటిషువారు తమ స్వల్ప ఆయుధబలంతోనే జర్మనీని ఈ యుద్ధతంత్రంలో అరికట్టగల్గిరి భగవంతుని సహాయంవల్ల మహాద్భుత కార్యములు చేయగలము.

సండే డిస్పాచ్

సండే డిస్పాచ్ అను పత్రిక యిట్లు వ్రాసెను:—

ఇండియాకు అలెగ్జాండ్రియాకు శత్రుప్రమాదం హెచ్చుచున్నది, కాని తగ్గుట లేదు. జర్మనులు జలాంతర్గాములను ఎక్కువగా తయారుచేయుచున్నారు. ఇంగ్లండుపై దండెత్త గోరుచున్నారు. ఇంతకంటె ఎక్కువ దురవస్థలు రాకుండా మనము యుద్ధతంత్రమును నడిపింప గల్గితిమి.

అమెరికా ఖైదీలకు సప్లయిలు

వాషింగటను, ఆగస్టు 30:—

అంతర్జాతీయ రెడ్‌క్రాసువారి ఆజమాయిషీని, తటస్థనావలలో అమెరికా ఖైదీలకు ఆహారము, గుడ్డలు మున్నగు సప్లయిలు పంపుటను జపానువారు నిరాకరించుటచేత, పోర్చుగీస్ ఈస్టాఫ్రికాలో కలియు అమెరికను, జపానీసు రెడ్‌క్రాసు 'ఓడలలో ఈ సప్లయిలు అందజేయవలెనని అమెరికావారు జపానువారికి సూచన గావించియుండిరి.

డార్విను వైశత్రుదాడులు

డార్విను, ఆగస్టు 31:—

మూడు శత్రువిమానములు రెండు పర్యాయములు విమానదాడులను జరిపి హార్బరులోను, చెట్టతో నిండిన బురద నేలలోను బాంబులు వేసెను. నష్టమేమియు జరుగలేదు. నేడు ఉదయము గూడ శత్రువులు దాడిచేసినట్లు తెలిసినది. ఇందువలన మనకెట్టి నష్టము కలుగలేదు.

దేశరక్షణ సంఘం

కొత్తసభ్యుల నియామకము

ఢిల్లీ, ఆగస్టు 30:—

ఇండియను సేనలు ఫెడరల్ కౌన్సిలులో సభ్యులుగా వున్న సర్ ముమ్మద్ జఫ్రుల్లాను, డాక్టరు బి. ఆర్. అంబేద్కరు, సర్ జే. పి. శ్రీవాస్తవగార్లు రాజప్రతినిధి కార్యసంఘములో సభ్యులుగా నియమించబడినందున డిఫెన్సు కౌన్సిలులో మూడు ఖాళీలు యేర్పడ్డాయి. సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడు, ఆర్. పి. మసానీ, పండిత రాజనాథ కుంజ్రు గార్లను యిండియా దొరతనమువారిప్పుడీమూడు స్థానములలోను నియమించారు. ఈ సంఘములో సభ్యుడుగావున్న సర్ హెన్రీ గిడ్నీగారు చనిపోయినందున నాలుగవ స్థానముకూడా ఖాళీ అయింది. ఆంగ్లో ఇండియను అండు డామిసైల్డు యూరోపియను సంఘమునకు అధ్యక్షుడైన ఫ్రాంకు ఆర్ ఆంథోనీగారిని ఈ స్థానమునకు నియమించారు.

అల్లరులను అణచుట

ప్రభుత్వ విధానపు పరిశీలన

అనధికారుల విచారణసంఘం ఏర్పరుపవలెను

కేంద్ర శాసనసభకు సర్దారు శాంతసింగు తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 30:—

శాంతసింగుగారు అసెంబ్లీలో ఈదినమున తీర్మానములను వుపపాదింప నోటీసు యిచ్చారు.

ఇటీవల దేశములో జరిగిన అల్లరుల వ్యాప్తినివాటికారణమును గురించిన్ని వాటి నడచివేయుటలో అధికారులు జరిపిన చర్యల గురించిన్ని విచారణచేయుటకు ఒక హైకోర్టులో న్యాయమూర్తిగానున్న ఒక భారతీయుని అధ్యక్షతకింద ప్రభుత్వోద్యోగులు కాని భారతీయులతో కూడిన ఒక సంఘము నేర్పరచవలెను. ఈ సంఘమువారు విచారణచేసి తమ నివేదికను 1943 జనవరినెల మొదటి తేదీలోగా పంపవలెనని వీరిని కోరవలెను. (అ. ప్రె.)

పత్రికా ప్రతినిధుల స్థాయిసంఘం

"పత్రికల స్వాతంత్ర్యమును నిరోధిస్తూ యిపుడు చేయబడిన నిబంధనలలో తగిన సవరణలను చేయుటలో దొరతనమువారికి సలహాచెప్పుటకు దేశములో ముఖ్యములైన పత్రికల సంపాదకులతో కూడిన ఒక స్థాయి సంఘము నేర్పరచవలెనని."

ఖాను అబ్దులు గఫూరుఖాను

పెషావరు, ఆగస్టు 30 —

ఖాను అబ్దులు గఫూరుఖానుగారు నిన్న సర్దారు యాబునుంచి మర్దనువెళ్లారు. వీరి జిల్లాలో రెండురోజులు సంచారముచేస్తారు. నాలుగైదు సభలలో వుపన్యసిస్తారు.

సరిహద్దు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు ఖాను అబ్దుల్ ఖాను గారు సర్దారు యాబునుంచి నేడు పెషావరు వచ్చారు.

సభ నిమిత్తము సర్దారు యాబుకువచ్చిన వర్కరులందరు తమతమ స్థలములకు వెళ్లిపోయారు.

సర్దారు యాబులో జరిగినసభలో చేయబడిన నిర్ణయములనుగురించి యింకా ప్రకటన వెలువడలేదు. (అ. ప్రె.)

ప్రత్యేక స్థలములను ఖాళీ చేయుట

ఉత్తరువులను జారీచేయ మిలిటరివారికి అధికారము

ఢిల్లీ, ఆగస్టు 30:—

శత్రువులు యిండియాలో యుద్ధమును ప్రారంభించినప్పుడున్నూ, వారు యుద్ధమును ప్రారంభిస్తారన్న గట్టి నమ్మకము కలిగినప్పుడున్నూ కొన్నిప్రాంతములలోనుంచి ప్రజలు వెళ్లిపోవలెనని అధికారులు ఉత్తరువులను చేయుకతప్పదు గనక సేనలు, కోరులు, డివిజనులు, జిల్లాలు, బ్రిగేడులు, ప్రాంతములు మొదలయినవాటికి సేనానాయకులుగా వున్నవారిటువంటి వుత్తరువులను చేయుటకు వారికి యిండియా దొరతనమువారు ముందు జాగ్రత్తకోసము అధికారము నిచ్చారు. ఈ అధికారమును యిపుడే సైనికాధికారుల కియ్యకపోయిన యడల వెంటనే ప్రజలను ఆయాప్రాంతముల నుంచి పంపివేయవలసిన అవసరము కలిగినప్పుడు వారు సివిలు అధికారుల సహాయమును కోరుటకు వ్యవధి వుండదు. అటువంటి పరిస్థితులు కలిగినప్పుడు మాత్రమే సేనానాయకు లీ అధికారమును వుపయోగిస్తారు. వాటిని వెంటనే మిలిటరీ వారికి వశపరచరు. ఇప్పుడే వీటిని అధికముగా అమలు జరుపుతారని యెవరున్ను భయపడగూడదు. (అ. ప్రె.)

చిన వార్తల నన్నిటిని ముందుగా ఢిల్లీ అసిస్టెంటుప్రెసు అడ్వయిజరు లాలా సావిత్రీ ప్రసాదుగారికి గాని, నా చేత నియమించబడే మరివక అధికారికిగాని పత్రికల సంపాదకులు పంపవలెను. ఈ అధికారి ఆమోదించిన వార్తలనే వారు తమ పత్రికలలో ప్రకటించవలెను. (బి) పైని తెలిపిన విషయములకు సంబంధించిన వార్తలను యీ అధికారి ఆమోదిస్తేగాని వాటిని పత్రికలలో ప్రకటించగూడదు. (అ. ప్రె.)

హిందుమహాసభకోరికలు

కార్యసంఘ సమావేశంలో చర్చల వివరాలు

సావర్కరుగారు రాజీనామాను ఉపసంహరించుకొనుట

ఢిల్లీ, ఆగస్టు 30:—

నేడు ఢిల్లీలో జరిగిన భారత హిందూమహాసభ కార్యసంఘ సమావేశములో ప్రస్తుత రాజకీయపరిస్థితులను గురించి డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారొక తీర్మానము నుపపాదించారు. దీనిని గురించి నేటిసభలో ఆరుగంటలసేపు చర్చ జరిగింది. ఈ చర్చలో తేలిన సారాంశముప్రకారము సభ్యులలో మిక్కిలి హెచ్చుమంది అంగీకరించదగిన ఒక తీర్మానమును సిద్ధపరుచుటకు ఒక వుపసంఘము యేర్పరచబడెను. సావర్కరు, ముఖర్జీ, మూంజీ, ఎమ్. సి. ఛటర్జీ, రాజా మహేశ్వరదయాళ్ సేటు పండిత వేదాలంకారు, ఆషులాహెరిగార్లు వుపసంఘములో సభ్యులుగా యున్నకోబడిరి. ఈ వుపసంఘమువారి సభ యీవాళ రాత్రి జరుగుతుంది. వీరు సిద్ధపరచినతీర్మానమును గురించి రేపు ప్రొద్దున్న జరిగే కార్యసంఘ సభలో మళ్లీ చర్చ జరుగుతుంది.

"ఇండియా స్వతంత్రదేశమని బ్రిటను దొరతనమువారు వెంటనే ప్రకటించవలెను. సెంటరులో వెంటనే జాతీయప్రభుత్వసంఘము నేర్పరచవలెను. దీనిలో అన్నిపార్టీల ప్రతినిధులున్ను వుండవలెను, అన్నిశాఖలను బ్రిటను దొరతనమువారి సంఘమునకు వశపరచవలెను- అని వెంటనే హిందూమహాసభవారు బ్రిటను దొరతనమువారిని కోరవలెను. వారు దీని కంగీకరించని యెడల దానిని గురించి యీ సభవారు మళ్లీ ఆలోచించవలెను" అని సభ్యులలో మిక్కిలిహెచ్చుమంది కోరుతున్నారు.

ఉప సంఘ సమావేశము

ఢిల్లీ, ఆగస్టు 31:—

నిన్నరాత్రి 7½ గంటలనుంచి 10 గంటల వరకున్ను ఉపసంఘమువారి సభ జరిగింది. నేడు ప్రొద్దున్న మళ్లీ ఉపసంఘసభ జరుగుతుంది. ఇప్పుడు వీరు బ్రిటిషుదొరతనమువారిని కోరవలసిన కొన్నిషరతులను వీరు సిద్ధపరిచారు. అవష్టంభనమును వెంటనే తొలగించవలెను. కాంగ్రెసునాయకులు వర్కర్లు మొదలయినవారినందరిని వెంటనే వదలివేయవలెను అని కోరవలెనని వీరు సూచించారు.

సావర్కరుగారి రాజీనామా

మీరు అధ్యక్షపదవికి రాజీనామా నియ్యగూడదని కార్యసంఘ సభ్యులందరున్ను యేకగ్రీవముగా సావర్కరుగారిని కోరారు దేశములో అన్ని శాఖాసంఘముల వారున్ను కూడా కోరారు. అందువల్ల సావర్కరుగారు రాజీనామాను రద్దుచేసుకున్నారు.

ఆనందభవన్ సోదా

పోలీసువారు 4 గంటలు సోదాజరిపిరి

కొన్ని పుస్తకాలు కాకితాలు రికార్డులు వశపరచుకోబడెను

అలహాబాదు, ఆగస్టు 30:—

అలహాబాదు జిల్లా మేజిస్ట్రేటు దేశరక్షణ నిబంధన 124 క్రింద జారీచేసిన ఉత్తరవు అనుసరించి పోలీసులు నిన్నరాత్రి పొద్దుపోయినమీదట సుమారు నాలుగుగంటలసేపు ఆనంద భవనమును సోదాచేసిరి. అర్ధరాత్రి చాటి కొంతసేపువరకు యీసోదా జరిగెను. కొన్ని గ్రంథాలను, పత్రాలను అఖిలభారత కాంగ్రెసుకమిటీ, జిల్లాకాంగ్రెసు కమిటీల పేర్లు అచ్చువేసిన కాగితములను సహా పోలీసులు తీసుకొనిపోయిరి.

కాంగ్రెసు వర్కింగుకమిటీ గావించిన తీర్మానాల ప్రతులను, కార్యవర్గంవారు ఏ. ఐ. సి. సి కి సిఫార్సుచేసిన చిత్తు తీర్మానపు ప్రతులనుకూడా పోలీసులు తీసికొనిపోయిరి.

యుద్ధనిర్వహణ యత్నములకు నిరోధకరమైన నేరము మిస్‌ఛాండ్ పండిట్ యింటిలో (ఆనందభవనం) జరుగుచున్నదని లేదా సంభవింపగలదని సందేహముండుటవల్ల పై యిల్లును సోదాచేయుటకు ఉత్తరవు గావింపబడెనని జిల్లా మేజిస్ట్రేటు సంవారంటులో తెలిపెను.

ఉద్యమవార్తల ప్రకటన

ముందుగ ప్రెస్ అడ్వైజరు అనుమతి పొందవలెను

ఢిల్లీ పత్రికలకు ఢిల్లీ కమీషనరు ఉత్తరువు

ఢిల్లీ, ఆగస్టు 30:—

పత్రికల ఎడిటరులను ప్రింటరులను పబ్లిషరులనుగురించి యీనెల 8 వ తేదీని తాము చేసిన ఈక్రింది వుత్తరువును రద్దుచేస్తూ ఇండియా దొరతనమువారు నిన్న మళ్లీ ఒక వుత్తరువు చేశారు.

"భారత కాంగ్రెసు సంఘమువారు శాంతిని దేశిన సమష్టి వుద్యమమునకు సంబంధించిన విషయములను గురించిన (ఛాన్సులు) వార్తలను దాని నడచివేయుటకు అధికారులు జరుపుచున్న చర్యలను గురించి, అధికారులు తెలిపిన అంశములను న్యూసు యేజన్సీలు పంపిన వార్తలను జిల్లామేజిస్ట్రేటువద్ద రిజిస్టరు చేయించుకోనిన విలేఖరులు పంపిన వార్తలను తప్ప యితరవార్తలను ప్రకటించగూడదు" అని ఈనెల 8 వ తేదీ వుత్తరువులో వున్నది.

ఢిల్లీ ఛీఫు కమీషనరు వుత్తరువు

ఎన్నను హోము డిపార్టుమెంటువారు వుత్తరువును ప్రకటించగానే ఢిల్లీ ఛీఫు కమీషనరు ఈరీతిగా వక వుత్తరువును ప్రకటించాడు.

"ప్రజలకు రక్షణ కలుగుటకున్నూ, దేశములో క్రమపద్ధతిని నిలవబెట్టుటకున్ను యుద్ధకార్యములను సమగ్రముగా జరుపుటకున్ను ఈదినువు వుత్తరువు చేయుట అవసరమని నేను నిశ్చయించాను. దేశరక్షణ నిబంధనలలో 41 వ నిబంధనలో (1) వ వుప నిబంధనవల్ల నాకు కలిగిన అధికారమునుబట్టి నేనీరీతిగా వుత్తరువును చేశాను. ఢిల్లీ రాష్ట్రములోని ఎడిటరులకు, ప్రింటరులకు, పబ్లిషరులకు యిది వర్తిస్తుంది. ఈ నెల 17 తేదిని నేనుచేసిన వుత్తరువు యిప్పుడు రద్దుచేయబడెను.

"ఈ నెల 8 వ తేదీని బొంబాయిలో భారత కాంగ్రెసు కార్యసంఘసభలో సత్యాగ్రహతీర్మానము ఆమోదించబడెను. అప్పటినుంచిన్నీ దేశములో అన్ని ప్రాంతములలోను అల్లరులు జరిగాయి. వాటి కిన్ని వాటి నడచివేయుటకు అధికారులు జారీచేసిన చర్యలకున్ను అల్లరుల కేసుల విచారణకున్ను సంబంధించిన వార్తల నన్నిటిని ముందుగా ఢిల్లీ అసిస్టెంటుప్రెసు అడ్వయిజరు లాలా సావిత్రీ ప్రసాదుగారికి గాని, నా చేత నియమించబడే మరివక అధికారికిగాని పత్రికల సంపాదకులు పంపవలెను. ఈ అధికారి ఆమోదించిన వార్తలనే వారు తమ పత్రికలలో ప్రకటించవలెను. (బి) పైని తెలిపిన విషయములకు సంబంధించిన వార్తలను యీ అధికారి ఆమోదిస్తేగాని వాటిని పత్రికలలో ప్రకటించగూడదు. (అ. ప్రె.)

"చార్‌మినార్" పాలిషు మిక్కిలి ప్రశస్తమైనది

چارمینار پالش سب سے اچھا ہے

FRENCH POLISH

FOR POLISHING FURNITURE

MADE FROM DENTURED SPIRIT

SIMPLEX

CHARMINAR BRAND

چارمینار چھاپ

TRADE MARK

REGD. MANUFACTURED BY S. P. CO

SIMPLEX D.

తయారుచేయువారు సింప్లెక్స్ ఆయిల్ అండ్ పెయింట్ కం. బొంబాయి

సైజాన్ డొమినియనులకు సోల్ యేజంట్లు

నైజాం ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

WANTED

CANDIDATES for Station-Master and Signaller's Course Rs. 95, contains Scholarship, free lodging, charges and railway fare terms. Send 0-2-0 stamps DIRECTOR, All-India Railway Routine Training Institute, Delhi.

ప్రకటనలు

ఇదివరలో మా తరపున రిప్రజెంటేటీవుగా పనిచేసిన కేశాప్రగడ ప్రకాశరావుగారు మాదగ్గర పనిచేయుటలేదు. వారికిని మాకును ఏవిధమైన సంబంధము లేదుగాన మా స్టాకిష్టులందరును దీనిని గమనించి వారితో ఎట్టి లావాదేవీ జరుపకూడదని తెలియపరచు కొనుచున్నాము.

ఈశ్వర ఫార్మసీ,
పి. బి. 127, మద్రాసు.

ఇదివరలో మావద్ద పనిచేసిన మున కాల యల్లయ్యగారు 10-4-1942 తేదీ నుండియు పని చాలించుకొనినారు గాన వారికిని మాకును ఏవిధమైన సంబంధము లేదని మా కాతాదారు లందరకును తెలుపుకొనుచూ మాయందు ఎప్పటివలె ఆదరణాభిమానములను చూపగోరుచున్నాము.

ఈశ్వర ఫార్మసీ,
పి. బి. 127, మద్రాసు.

E. S L C Telugu Notes 1943. మేము నిరుడు ప్రచురించిన E.S.L C. Telugu Notes చూచిన వారికి దీని ప్రాశస్త్యమునుగూర్చి వేరగ వ్రాయ నక్కరలేదు. కాగితపు కరవుచే కొలదిప్రతులుమాత్రము అచ్చువేయుచున్నాము. కాపీలు 15—9—42 తేదీకి తయారుకాగలవు. వెల 1-కి రూ. 1, (పోస్టేజి వేరు). అడ్వాన్సుతో పంపిన ఆర్డరులకే కాపీలు లభింపగలవు. ది ఓరియంట్ పబ్లిషింగ్ కంపెనీ, (రిజిష్టర్డు) హెడ్డాఫీసు-వినాలి

నోటీసులు

బళ్లారిలోని సి.జి. కృష్ణమూర్తిగారు యికనుండి మా యేజంటుగా లేరుగాన వారు సూతరపున చేయు యెట్టి లావాదేవీలకు మేము బాధ్యులము గానము. యల్. బి. వర్మ అండ్ కో తరపున, (సం.) ఎ. ఎస్. కళ్లూర్, శెక్రటరీ.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో
O. P. 43/1942

పిటీషనర్లు —1. భోజి రాజమ్మ 2. దొంగర అమ్మన్న 3. వనపర్తి వెంకట్రావు 4 మునిశెట్టి జోగయ్యమ్మ మై॥ గార్డియను తండ్రి వనపర్తి వెంకట్రావు.

ప్రత్తిపాడు కాపురస్తులు లేటు కొల్లాశీతారామయ్యగారి పేర మెంగిలి పీరయ్యవ్రాసిన ప్రోనోటుబాకీ కాబట్టుకొనుటకు Succession Certificate యిప్పించుమని కోరుతూ పిటీషనర్లు పిటీషను దాఖలు చేసినారు గనుక అందుకు ఎవరికైనా ఆక్షేపణలు వున్నచో ది 5-9-42 తేదీ పగలు 11 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై తెలియపర్చుకోవలెను అని యిందుమూలముగా తెలియచేయడమయినది.

వై. వెంకటాచలం,
12-8-42 వకీలు, పెద్దాపురం.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో
O. P. 44/1942

పిటిషనరు—వుండవిల్లి నారాయణమ్మ.
రెస్పాండెంటు:-మదుకూరి వెంకయ్యమ్మ

లేటు వుండవిల్లి వీరన్నగారికి, కోడి గుడ్డు సత్యం యిప్పవలసిన ప్రోనోటు బాకీ పిటీషనరు కాబట్టుకొనుటకు Succession Certificate యిప్పించుమని పిటీషనరు పిటీషను దాఖలుచేసినది గనుక అందుకు ఎవరికైనా ఆక్షేపణలు వున్నచో 5-9-42 తేదీన పగలు 11 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై తెలియపర్చుకోవలెనని యిందుమూలముగా తెలియచేయడమైనది.

వై. వెంకటాచలం,
12-8-42 వకీలు, పెద్దాపురం.

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
O S. 203/42

వాద్లు —వుప్పిపల్లె స్వామిశెట్టి వగైరా. ప్రతివాది—ఆదిరామయ్య.

ఈ నెంబరులోని వాద్లు ప్రతివాది పైన దావా మొత్తమును కాబట్టుకొనుటకు దావాలుచేసినారు. వాయిదా 25-9-42 తేదిన యుంటున్నది. అందుకు ఆక్షేపణగల వారు వాయిదారోజున తెలుపుకోవలయును.

కర్నూలు 29-8-42 } ఆర్. సి. సుబ్బయ్య, వాదుల అడ్వకేటు.

FREE STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED SRINAGAR KASHMIR

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ బ॥ షష్ఠి
1942సం॥ సెప్టెంబరు 1 మంగళవారం
మం॥ ప ఉ 7-5 భ ఉ 7-24 వర్జ్యం రా 8-22 మొ. 10-6 కు.
బ॥ సప్తమి సెప్టెంబరు 2 బుధవారం
బ॥ స ఉ 8-24 కృ ఉ 9-20 వర్జ్యం రా 2-52 మొ 4-37 కు శ్రీకృష్ణజయంతి.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ ఆగస్టు 31 తేది సోమవారము

ఆహారద్రవ్యసమస్య

ఢిల్లీలో కిందటివారము సమావేశమైన ఆహారద్రవ్యోత్పత్తి కేంద్ర సలహాసంఘ సమావేశము ఆహార పదార్థముల ఉత్పత్తి సభివృద్ధిజేయు మార్గముల చర్చించి ఒక ముఖ్యమగు సూచన జేసెను. ఆహార పదార్థములను రైతు లెక్కువగ పండించినను వాటికితగిన ధర లేకపోయినయెడల అందుకు దగిన ప్రోత్సాహ ముండదు. అందుచేత ధరలు ఒక ప్రమాణమునుండి తగ్గుచున్నయెడల నిర్ణీత మగు ధరలకు ప్రభుత్వమువారే సరుకులను కొనునట్లు ప్రకటన జేయవలెనని యీ సమావేశమున గోరిరి. ప్రభుత్వ సభ్యుడు సర్ జోగేంద్రసింగుగారు యీ విషయము నాలోచించి ప్రభుత్వ నిర్ణయమును ప్రకటించుసటుల జెప్పిరి.

ఈ సందర్భమున ధరలు యే విధముగ పెరుగుచుండునో తరుగుచుండునో చర్చింపనక్కరలేదు. మధ్య దలారీవ్యాపారస్థులు ధరలను పెంచుచుండుట గలదు. కోస్తాగిరాకి అనెదరు. ఇతర త్రవ్వకాణాజేయుటకుగాను యెక్కువ ధర పెట్టి వర్తకులు కొనుటతో ముఖ్యముగా ధరలు పెరుగుచున్నవి. ఇందువలన ఉత్పత్తిదారులకు మంచి ధర చేరుటయు చేరకపోవుటయు గల్గుచున్నది. ప్రభుత్వము వారు యిట్టి ఒడుదుడుకులలో పంట పండించువానికి దగిన హామీ నీయవలసిన అవసరము గలదు. అందుకు ముఖ్యముగా ప్రభుత్వము వారు సహకారసంఘముల నుపయోగించవచ్చునని తలంచెదము. ప్రతిగ్రామమునందును పట్టణమునందును సహకారక్రయవిక్రయసంఘములను స్థాపించినయెడల పంటలు పండించువారికి తగిన ధరలు వచ్చుటయేగాక వస్తువుల సరఫరావిషయమునగూడ మంచిసౌకర్యము గలుగగలదు. ఇప్పుడు లైసెన్సుపద్ధతిని ప్రవేశపెట్టుటవలన ఆ లైసెన్సు గలవారే యెక్కువ సరుకు కొనుట కవకాశ ముండుటవలన ఉత్పత్తిదారులు యేధరకైనను వారికే అమ్ముకోవలసి యుండును. ఇట్టి పరిస్థితివలన గల్గు లోపములు సహకార సంఘములు తీర్చగలవు. ఈ సంఘములు కొనుటలో మధ్యదలారీవర్తకులతో నవసరము లేకుండ లాభములు నెక్కువ దీయవలెనను కాంక్ష లేకుండ ప్రభుత్వ సహాయముతో ఉత్పత్తిదారులకు తగినధర నీయవచ్చును. ప్రజలకు సరఫరావిషయమునను లోపముండదు. కొన్నిచోట్ల నిపుడు పంచదార లేకయు, కిరసనాయలు లేకయు జనము బాధపడుచున్నటుల వార్తలు వచ్చుచున్నవి. ధరలన్నియు విపరీతముగ పెరిగిపోయినవి. సహకారసంఘములే మార్కెటునందు ప్రాధాన్యము వహించి యున్నయెడల ఇట్టి ప్రమాదము లేర్పడుట కవకాశములేదు. ప్రభుత్వమువారు కేంద్రసలహా సంఘము చేసిన సూచన నాలోచించునపుడు సహకారమార్గమును ముఖ్యముగ నాలోచించెద రని నమ్మెదము.

సర్ జోగేంద్రసింగుగారు యుద్ధానంతరము ఆర్థిక మాంద్యము యేర్పడ గలదని చేసిన హెచ్చరికయు గమనింపదగి యున్నది. ఇతరదేశములు యీ దేశమున దొరకు ధరలకన్న తక్కువధరలకే వస్తువులను దిగుమతిచేయుట కవకాశము గలదు. అందుచేత యీ దేశమునకు విదేశముల సహకు అవసరము లేకుండజేయుటయు ముఖ్యము. పారిశ్రామికముగ నీ దేశము అభివృద్ధి యగుటయు, నితరదేశముల పోటీకి ఆగగల్గుటయు నిపుడే యోచింపదగిన సమయము. ఇందుకు యిప్పటినుంచియే ఒక కార్యక్రమముతో పని జేయవలసి యుండును.

వ్యాఖ్యలు-విమర్శలు

హిందూస్థాన్ టైమ్సు సంపాదకుడు దేవదాసుగాంధీగారిని, మద్రాసుకలను, ప్రచురణకర్తలను, హిందీ హిందూస్థాన్ సంపాదకులను డిల్లీ మేజస్ట్రీటు విడుదలచేస్తూ, అక్కడ జరిగిన అల్లరులకు అఖిలభారత కాంగ్రెసుసంఘం అంగీకరించిన ఉద్యమానికి సంబంధం ఉన్నట్లుగా సాక్ష్యం యేమీ లేదన్నారు. న్యాయస్థానాలలో తగ్గ సాక్ష్యం ఋజువులేకపోతే ప్రభుత్వ కార్యనిర్వాహక అజ్ఞయైనా లాభంలేదు. ఆ విధంగా న్యాయస్థానాలు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడు కొంటున్నాయి.

* * *

ఢిల్లీకమిషనరు యిప్పుడు ఢిల్లీ పత్రికలు అనుసరింపవలసిందిగా కొత్త ఉత్తరువుచేస్తూ గూడా "బొంబయిలో ఆగస్టు 9 వ తేదీని అఖిలభారత కాంగ్రెసుసంఘం అంగీకరించిన సమష్టి శాసనోల్లంఘనోద్యమమునకు సంబంధించిన వార్తలను ముస్సగు వాటిని ప్రెస్ అడ్వైజరు ఉత్తరువులేందే ప్రకటించరాదు" అనటంలో ఇప్పుడు దేశంలో జరుగుతున్న అల్లరులన్నీ గూడా కాంగ్రెసు అంగీకరించటంచేతనే జరుగుతున్నయ్యనే అర్థం స్ఫురిస్తుంది. మద్రాసు ప్రభుత్వంవారుగూడా కాంగ్రెసు అంగీకరించిన కార్యక్రమం అంటూ ఒక ప్రకటన చేసారు. ఈ ఆరోపణలు నిజమని నమ్మటానికేమీ అవకాశంలేదు.

* * *

ఈ అల్లరులు కాంగ్రెసు తీర్మానమూలాన జరుగుతున్నా యని మాటపరుపకు అంగీకరించినా వాటి కారణాన్ని తొలగించి దేశంలో శాంతి ఏర్పడేటట్లు చేయటం ప్రభుత్వ ధర్మం అందుకు గాంధిమహాత్ముని, కాంగ్రెసు నాయకులను విడుదలజేసి భారతీయులే తమ వ్యవహారాలను దాము చూచుకొనే బాధ్యత కలుగజేయటం అవసరం. ప్రభుత్వంవారు ముఖ్యంగా ఈవిషయాన్ని ఆలోచించాల్సి వుంటుంది.

* * *

బొంబయి ప్రభుత్వంవారు యిప్పటికైనా గాంధీమహాత్ముడు, వర్కింగుకమిటీ సభ్యుల యోగక్షేమాలను గురించి ఒక ప్రకటన చేసినందుకు అభినందనాలు. ఈ విధంగా ప్రతిరోజు గాకపోయినా, వారానికి రెండు సార్లయినా ప్రకటన చేస్తుంటే తృప్తిగా ఉంటుంది. అట్లా చేస్తారనే అనుకుంటాము.

* * *

ఐదేండ్లు కష్టపడి వైశియైద్యం, ఆంగ్లైద్యం నేర్చుకొన్న యిల్. ఐ. యం. లకు యుద్ధసేవలో కంపౌండరుపని యిస్తాము, వచ్చేవా రెవరన్నావుంటే దరఖాస్తులు పెట్టుకోమనేటప్పటికి యిప్పుడు చదువుతున్న విద్యార్థులు, వృత్తిలోవున్న వారుగూడా అది అవమానంగా అనుకున్నారంటే ఆశ్చర్యం లేదు. మద్రాసు ప్రభుత్వంవారు రిజిష్టర్డు మెడికలు ప్రాక్టిషనరు అని పేరుకో రాదంటుంటే యీ ప్రకటన గోరుచుట్టుపై రోకంటిపోటన్నట్లు గాఉంది. యల్. ఐ. యం. బు, యల్. యం. పీలకు యేమాత్రం తీసిపోరు. వాళ్లకు యుద్ధసేవలో యల్. యం. పీలతో సమానమైన హోదాను కలుగజేయటం కనీసధర్మం. ప్రభుత్వంవారు యల్. ఐ. యం. లకోర్కెలను మన్నిస్తారని వారికొక హోదాను గలుగజేస్తారని నమ్ముతున్నాము.

స్టాలినుగ్రాడువంకకు వచ్చు నాజిసేనలకు నిరోధము

సముద్రమార్గంగా కాకససులో సేనను దింపుటకు జర్మనుల వృథాప్రయత్నము

బర్లినువై మరల రషియను విమానదాడి

మాస్కో, ఆగస్టు 30:—

స్టాలినుగ్రాడుకు ఉత్తరమున జర్మనుసేనలను రషియనుసేనలు నిలిపివేయుగలిగెను. కొన్నిముఖ్యమైన స్థలములనుగూడ పట్టుకొనెను.

కాకససుపడమటితీర మగు నల్లసముద్రతీరమున సేనలను దింపుటకై శత్రువులు కెర్చునుండి బయలుదేరెను గాని, వాటిలో పదినావలు సైనికులతో సహా ముంచివేయబడినవి.

స్టాలిన్గ్రాడురంగం

మాస్కో, ఆగస్టు 30:—

క్లెట్స్కాయా ప్రదేశములో డాన్ నదిని దాటి నదియొక్క తూర్పుతీరము చేరుకొని అచ్చటి నుండి స్టాలిన్ గ్రాడు నగరమును ఉత్తరమునుండి సమీపించుచున్న శత్రుసేనలను నిలువరింప గలిగినట్లు రషియనుల ప్రకటన తెలుపుచున్నది. ఆప్రకటనలో ఇట్లు కలదు:—

"ఒక రషియనుసైనికదళము అనితరసహాయముగా చాలా జర్మనుదాడులను మరలించి అంతటితో ఊరకొనక తిరుగుదాడులు సలిపి రెండు ముఖ్యమగుస్థలములను వశపరచుకొనెను. ఈస్థలములలోనున్న శత్రుసేన చాలావరకు నాశనమయ్యెను. హతశేషులు, టాంకులు మరఫిరంగులు రేడియోశబ్దప్రసారణయంత్రములను ఇతరయుద్ధసామగ్రినివదిలిపెట్టిసరభసముగ పారిపోయిరి. ఈప్రదేశములో ఇంకొకచోట రషియను కాల్బలములు ఫిరంగిసైనిక దళములుకలిసి శత్రువును తరుమగొట్టెను."

డాన్ నది తూర్పుతీరముదాటి జర్మను సేన లింతముందుకు వచ్చినను ఇంకను డాన్ నది పడమటి తీరమున కొంత రషియను సేన తిష్ఠవేసికొని కూర్చొన్నది. అచ్చటినుండి కదలక. నదినిదాటు క్రొత్త శత్రుసేనలను సంహరించుచు అలజడి కలిగించుచున్నది.

రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతము:—

"స్టాలిన్గ్రాడుకు ఉత్తరమున రషియను సేనను కొంతమేరకు భేదించిన జర్మను సైన్యము యొక్క ఉత్తరపార్శ్వము రషియనుల తిరుగుదాడులకు తట్టుకొనజాలకపోవుటవల్ల జర్మను పురోగమన మాగిపోయెను. శత్రువును వెడలగొట్టి కొన్ని ముఖ్యస్థలములను రషియనులు ఆక్రమించిరి. కొన్నికోట్లు కలియు కూడలి స్థానము ఒకటి వీరికి పట్టుపడినది. శత్రువును క్రమముగా వెనుకకు నెట్టివేయ గలుగుచున్నారు.

కొన్నిచోట్ల జర్మనులిప్పుడు రషియనులతో కయ్యము ప్రారంభింపగలస్థితిలోలేరు. రషియనులే యుద్ధము ప్రారంభించగల స్థితిలో నున్నారు.

కాటల్నికోవో నుండి స్టాలిన్ గ్రాడుకు దక్షిణమునకు వచ్చిన శత్రుసేన రషియను ప్రతిఘటనమును ఎదుర్కొనుచున్నది. 9 జర్మనుటాంకులు మండిపోయెను. ఒకరుమేనియను కాల్బలదళము నిశ్శేషమైనది.

నగరమువై మరల మరల విమానదాడులు

నగరములోనున్న సేనలను పౌరజనమును భయభ్రాంతులు నొందించుటకుగాను జర్మను విమానములు మొత్తములు మాటిమాటికి వచ్చి బాంబులను చిత్తజల్లుగా కురిపించి పోవుచున్నవి. బాంబులవల్ల పాడైనవీధులకు సైనికులు కాపుండి గాయపడినపౌరజనమున కుపచారములు చేసిరి. శవములను తీసికొనివెళ్లి వీధులను శుభ్రపరచు పని వెంటవెంటనే జరుగుచున్నది. ప్రజలలో ఏర్పడు అలజడినవకాశముగైకొనిదొంగలు ఇళ్లలోజొరబడకుండ తగిన కట్టుదిట్టములు చేయబడినవి. శాంతిక్రమములు నెలకొల్పుటలో సైనికులకు వాలంటీరుదళములు తోడ్పడెను.

కాకససురంగం

శనివారంనాడు కెర్చులో సేనలను ఎక్కించుకొని సముద్రమునిండుగా వచ్చి కాకససు నల్లసముద్ర తీరమున ఒకచోట దింపుటకు జర్మనులాపలు ప్రయత్నించెను. వాటిలో పది మునుపబడినవి. ఆపదింటినిండ సైనికులు క్రిక్కిరిసియుండిరి. ఒక్క నావయైనను తీరమువద్దకు వచ్చి లంగరు వేయగలుగలేదు. కోస్తానుండి రషియను ఫిరంగులీనావలపై గుండ్లవర్షము కురిపించెను.

నల్లసముద్రపు రేవులవంకకు శత్రుపురోగమనము సాగుటలేదు

క్రాస్నోడారుకు దక్షిణమునున్న ప్రదేశమునుండి సైరృతిగా నల్లసముద్రపు రేవులగు నవరాసిస్కు, టుయెప్సీలవంకకు శత్రువు ఎంత తల్లక్రిందైనను ముందుకు రాగలుగుట లేదు. సేనలను క్రొత్తవ్యూహములుగా అమరిచి క్రొత్త విధములుగా వర్గీకరణములు చేసినను శత్రువు తన కోరికను సాధించలేదు. అడుగు ముందుకు పెట్టలేదు. పైగా రషియనులు పట్టుదలతో తిరుగుదాడులు సాగించి ఒక చోటును పట్టుకొనిరి. ఒక జర్మను ఫిరంగిసైనికదళము సర్వనాశనమయ్యెను.

కాకససు పర్వతపంక్తియొక్క పడమటి భాగమున ఈరీతిగా నుండగా కాకససు పర్వత పంక్తియొక్క తూర్పు భాగమున గ్రాజ్నీమార్గమున ప్రోఖ్లాదనయా, మజ్దాకు ప్రదేశములలో జర్మనులు చాలా స్థలముల నుండి తరిమివేయబడిరి. ప్రజాబాహుళ్యముగల ఒకస్థలము రష్యనుల వశమైనది. ప్రోఖ్లాదనయా ప్రదేశములో రెండు జర్మను సైనికదాడులు మరలింపబడెను.

కాకససురంగములో రషియనులు చాలా చోట్ల శత్రుసేనలలో ప్రవేశించి సందుచేసికొనిరి. ఆసందును యింకను పెడల్పుచేయుట వారిప్రస్తుత ప్రయత్నము.

మాస్కోరంగం— యుద్ధవ్యాప్తి

మాస్కోరంగంలో మాస్కోకు పడమరనున్న రెజెవుసెడినులవద్దనేగాక మాస్కోకు దక్షిణమున నున్న కలూగావద్ద కూడ రషియను విజృంభణము పొడచూపినదని జర్మనుసైనికాధికారవర్గము ప్రకటించినట్లు జర్మనురేడియో వెల్లడించెను. రెజెవుసెడినుల కింకను ఉత్తరమున గూడ యుద్ధము జరుగుచున్నది. మాస్కోరంగంలో రషియనులు నానాముఖముల ఈరీతిగా వ్యాపించి శత్రువుసేన ఏమూలను లేకుండ తరిమివేయు స్థిరసంకల్పముతో పనిచేయుచున్నారు.

రెజెవుపట్టణములో పోరు

రెజెవుపట్టణము యొక్క ఉత్తరసరిహద్దులో పోరు కొనసాగెను. తూర్పుసరిహద్దువద్ద గూడ సేనలు తలపడినవి.

ఉత్తరసరిహద్దులో నున్న పేటలో ప్రతి వీధిలోను రోడులోను టాంకు విధ్వంసక ఫిరంగులను జర్మను లమర్చిరి. ప్రతి పెంకుటిల్లుచుట్టు ముండ్లతీగెలకట్టి లోపల జర్మను సైనికులుండి పోరాడుచున్నారు. ఒక్కొక్క యిల్లు ఒక చిన్నకోటవలె నున్నదనుటలో అతిశయోక్తిలేదు. ఇంటిచుట్టు శత్రువు రాకుండ అగడ్డలుకూడ త్రవ్వియుంచిరి. పట్టణమునకు జర్మను లీరీతిగా అద్భుతమగు రక్షణలను ఏర్పాటుచేసిరి.

ఇంటింట దగ్గర ఆగి రషియను సైనికులు యుద్ధము చేయుచున్నారు. అడుగడుగున శత్రువుల ఫిరంగిగుళ్లను రషియనులు చెదరగొట్టుచున్నారు. పట్టణములో యుద్ధము జరుగుచున్న స్థలములలో ఒకటి ఖాళీస్థలము. ఒకటి రష్యను సైనికస్థావరము. రెజెవుకు పడమర వాల్గానది దక్షిణతీరమున అత్యధికసంఖ్యాకమగు జర్మను సేన బారులు తీర్చియున్నది.

వరోనెజు రంగం

వరోనెజు రంగంలో ఒక విమానాశ్రయముపైన రషియను విమానములు దాడిగావించెను.

498 జర్మను విమానములు కూలెను

కడచిన వారములో మొత్తం 498 జర్మను విమానములు కూలినట్లు రషియను ప్రకటన లెక్కవేసెను. కూలిన రషియను విమానములసంఖ్య 206.

రషియనుల ధైర్యము

మాస్కో, ఆగస్టు 31:—

ప్రవ్దాఅను రషియనుపత్రిక యిట్లువ్రాసినది:-

"కాకససు స్టాలిన్గ్రాడురంగములలో శత్రుగమనమును ఆపివేయుటకును, మాస్కోరంగమునుండి శత్రువును తరిమివేయుటకును మానవులు పూనుకొన్నవి. కాకససు, స్టాలిన్గ్రాడు రంగములలో శత్రువు సర్వనాశనమగుట తప్పదు."

కడచిన 72 గంటలలో స్టాలిన్గ్రాడు వంకకు, మాత్రమేకాక, కాకససులో నల్లసముద్రతీరము వంకకు కూడ శత్రువుపురోగమనము నిరోధింపబడుటను బట్టి చూడగా రషియను సంకల్పము నెరవేరుట కవకాశము కలదని తోచుచున్నది.

చైనాలో అమెరికా హక్కులు

వదలుకొనడం యుక్తం

నాంకింగు ఒడంబడిక
వార్షికోత్సవంలో సూచన

న్యూయార్కు, ఆగస్టు 30:—

చైనాకున్ను అమెరికాకున్ను 100 సంవత్సరాల క్రిందట నాంకింగు ఒడంబడిక యనుపేరుగల ఒక ఒడంబడిక ఏర్పడినది. ఈ ఒడంబడిక ప్రకారముగా చైనాలో అమెరికావారికి కొన్ని ప్రత్యేకహక్కు స్వాతంత్ర్యములు కలుగచేయబడెను. ఈ నాంకింగు ఒడంబడికయొక్క 100 వార్షికోత్సవము నేడు జరుపబడెను. చైనాలో అమెరికావారు తమకు గల ప్రత్యేక స్వాతంత్ర్యమును హక్కుభుక్తములను వదలుకోవలెనని ఇటీవల అమెరికా శాసనసభ్యులగు థామసుగారు చెప్పియుండిరి. వీరు వెల్లడించిన అభిప్రాయమునే అమెరికాలోని యితర పత్రికలు ఆమోదించెను.

న్యూయార్కుటైమ్సు పత్రిక యిట్లు వ్రాసెను. "అమెరికావారు చైనాలో తమకు గల ప్రత్యేకహక్కు స్వాతంత్ర్యములను వదలుకొన్నట్లుగా యీ వార్షికోత్సవ సందర్భమున ప్రకటించడం చాలా దివ్యంగా ఉంటుంది. కాని, యుద్ధానంతరం పోయిన హక్కు భుక్తములన్నియు తిరిగి రాబట్టుకోబడుననే పాట పాడుటవల్ల. మిత్రరాజ్యాల వారికి (చైనాకు) అది ఉత్సాహకరముగా నుండజాలదు."

న్యూకాలడోనియాను మిత్రమండలివారు రక్షించెదరు

మెల్బోరన, ఆగస్టు 30:—

ఫ్రెంచి, అమెరికను సేన లిప్పుడు న్యూకాలడోనియాలో సుస్థిరముగా నున్నవి. ఈ ద్వీపమును వారు రక్షించెదరు. ఆస్ట్రేలియా, న్యూజిలాండుల రక్షణకు ఈ ద్వీపము అత్యంత ప్రధానమైనది. ద్వీపవాసులు జనరల్ డీగాలు పక్షమున చేరకపోయినచో జపానువారు ఇండో-చీనా నాక్రమించినట్లుగా ఈ ద్వీపమునుగూడ ఆక్రమించియుండెడివారే నని కమాండర్ డార్లెన్ లూగారు చెప్పిరి.

రాకపోకలు

మద్రాసు, ఆగస్టు 31:—

టి. ఎ. రామలింగం చెట్టిగారు నిన్న రాత్రి కోయంబత్తూరు పోయిరి.

సర్ కె. వి. రెడ్డినాయుడుగారు మొన్న చిదంబరంవెళ్లిరి.

ఘోరయుద్ధము

మాస్కో, ఆగస్టు 31:—

స్టాలిన్గ్రాడుకు ఉత్తరమున శత్రుటాంకు దళములతోను, కాల్బల దళములతోను హోరాహోరిగా యుద్ధము జరుగుచున్నట్లు రషియను ప్రకటనలో కలదు.

ఇచ్చట రషియనులు కొన్ని ముఖ్యమగు కొండలను పట్టుకొనుటవల్ల శత్రుసేన ముందుకు పోకుండ బాగా అడ్డ గలుగుచున్నారు.

బర్లినువై బాంబులు

శనివారంరాత్రి డాంజిగ్ కోనిస్‌బర్గు బర్లినులమీద రషియను విమానములు బాంబులు వేసినట్లు రషియనురేడియో తెలిపెను. జర్మనుప్రభుత్వ వార్తాసంఘముగూడా ఆ సంగతి ఒప్పుకొన్నది.

రషియను రేడియో ప్రకటన:—

"బర్లిను కోనిస్‌బర్గు పట్టణముల పైనను, జర్మనీ మధ్యభాగములోను తూర్పు భాగములలోను గల మరికొన్ని పట్టణముల పైనను మా విమానములు దాడిగావించెను. బర్లినులో 48 మంటలు బయలుదేరెను. వాటిలో 17 చాలా దూరమువ్యాపించినవి. 9 చోట్ల పెద్దప్రేలుడు శబ్దములు వినబడెను. కోనిస్‌బర్గులో 29 మంటలలో తొమ్మిది చాలా పెద్దవి. ఆరుచోట్ల ప్రేలుడులు కనుపించెను పట్టెనులో ఆరుచోట్ల మంటలు మూడుచోట్ల ప్రేలుడులు కనబడెను. మా విమానమొక్కటియైనను నష్టముకాలేదు."

జర్మను ప్రభుత్వ వార్తాసంఘము తెలిపిన వృత్తాంతము:—

జర్మనీ ఉత్తరభాగముపైనను తూర్పు భాగముపైనను రషియను విమానములు చిచ్చుబాంబులను ప్రేలుడు బాంబులను గురిలేకుండ యిష్టము వచ్చినట్లు వెదజల్లెను. అందువల్ల ఎక్కువనష్టము కలుగలేదు. మా విమానవిధ్వంసక ఫిరంగుల ధాటికి చెబుచి రషియను విమానములు క్రిందకు దిగుటకు వెనుచి చాలా ఎత్తునుండి బాంబులు వేయుటవల్ల అవి చాలావరకు గురితప్పెను.

బర్లినుకు కూడ కొన్ని విమానములువచ్చి నగర సరిహద్దునున్న ఒకప్రదేశముపై తొందరగా బాంబులు పడవేసెను. కాని ఎన్నతగినన్నష్టము కలుగలేదు."

బర్లినుపై 8 గంటలసేపు దాడిజరిగె నని స్వీడెనులో సమాచారము తెలిసినది.

చెన్నరాష్ట్ర పరిస్థితి

కరూరుజిల్లా మునసబుకోర్టు పికెటింగు-అరెస్టులు

మదరాసు, ఆగస్టు 31:—

తిరుచునాపల్లి జిల్లాలో కరూర్ జాయింట్ మేజస్ట్రేటుగారు జిల్లా మునసబు కోర్టును పికెటింగు చేయుచున్న జనులను తరిమివేసి కొద్దిమందిని అరెస్టుచేశారు. ఈ సంఘటన జరిగిన తేదీ 29. రాష్ట్రంలో ఇతర చోట్ల విశేషాలేమీ లేనట్లు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

పట్నంలో విద్యార్థులు

చెన్నపురి, ఆగస్టు 31:—

లయోలా, పచ్చయప్ప, క్రిస్టియన్, క్వీన్ మేరీస్ కళాశాలల విద్యార్థులు ఇవాళ గూడా బడికిపోలేదు.

ఫుట్‌పాత్ స్టేషనులోనూ, రైల్వేలెవల్ క్రాసింగు, పచ్చయప్పకాలేజీల దగ్గర పోలీసులు కాపలా కాస్తున్నారు.

విద్యార్థులు ఎస్. ఐ. ఆర్ ఎక్సటెయిన్‌లలో టిక్కెట్లు లేకుండా తున్నారు.

క్రిస్టియన్ కాలేజి విద్యార్థులు గేటు దగ్గరపడుకొని విద్యార్థులలోనికి పోనిచ్చుటలేదు.

ప్రెసిడెన్సీ కాలేజి విద్యార్థులు బడి మానిరని తెలియుచున్నది.

విద్యార్థులు తరగతులకు హాజరుగావలసిన అవసరాన్ని తెలుపుతూ పచ్చయప్ప కాలేజి ప్రిన్సిపల్ నోటీసుబోర్డులో ఒక ప్రకటన వేశారు.

మదరాసు, ఆగస్టు 31:—

కాంగ్రెసు ఉద్యమసందర్భమున మధ్యరాష్ట్రములో అరెస్టు అయిన రాజకీయ ఖైదీలు 28 మందిని నాగపూరునుండి నిన్న రాత్రి గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో చెన్నపురికి తీసుకొచ్చి యీవాళ మధ్యాహ్నం బెంగుళూరు ఎక్స్‌ప్రెసులో వేలూరికి గొనిపోయిరి. ఇందు మాజీప్రధాని శుక్లాగారు శాసనసభ్యులు గలరు.

వైఎంఐఎ యోగపాఠశాల

వై. ఎం. ఐ. ఎ. యోగపాఠశాల ప్రారంభోత్సవమును శ్రీ బి. సాంబయూర్తిగారు రేపు సెప్టెం 1 తే సాయం 6-30 గం. (కొత్త గంట) వై. ఎం. ఏ. మైలాపూరు శాఖలో జరిపెదరు. జాఖ్మా నివాసి శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారు యోగాసనముల ప్రదర్శన పొసగెదరు.

కావలెను

భారత్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, లాహోరు.

గంజాంతో సహా తెలుగుకోస్తాజిల్లాలలో ధారాళమైన మరతులపైని మంచి పలుకుబడి అనుభవముగల యేజంట్లు, ఇన్స్పెక్టర్లు కావలెను. వివరములకు:—ద్రోణరాజు బాపిరాజు, బ్రాంచిసెక్రటరీ, (రాజమండ్రి), ప్రస్తుతం తణుకు, పశ్చిమగోదావరి.

భగవద్గీత—బైబులు—కొరాను

స్లజ, స్కాలికోబైండు 1028 పేజీలు
లెదర్ మద్రణము. రు 4-0-0
రఫ్ స్కాలికో బైండు రు 3-0-0
పోస్టేజి 0-15-0 వేరు

సి.వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

వసంతకుసుమాక్షరము

రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి ఔషధములను, గ్రంథములను, అనుభూత ఔషధములను, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి స్టాకిస్టుల అందరిదగ్గర కూడ లభింపగలవు.

రూ. 1000 బహుమతి

ఒక్కరోజులో బహిష్టు

మెన్సోలైఫ్ మాత్రలు:—ఆగిపోయిన బహిష్టును ఒక్కరోజులో కలిగించును. వెల రూ 5—8—0

సంతానని రోధము:—మూడుమాసాలకు చాంపా రెండు సంవత్సరములవరకును సంతానము కలుగరెండు వెల రూ. 2—4—0.

శాశ్వతమగు నిల్చుటకు రూ. 5—4—0 పై రెండు గుణములదీనివని బుజువుచేసినవారికి రూ 1000 బహుమతి

KAVIRAJ L. SINGHA, B R V B.
Tarn Taran (Punjab).

అద్దేపల్లిసత్యనారాయణ గారి అరెస్టు

—(II)—

ఆంధ్ర జిల్లాల అరెస్టులు శిక్షలు

(మా విలేఖరులవద్దనుండి)

పాలకొల్లు, ఆగస్టు 31:—

పాలకొల్లు ముగ్గురు నిషేధ పలు ధేశ్యమను అద్దేపల్లి సత్యనారాయణ, మ్యూనిసిపలుసంఘసభ్యుడు కార్మికమాడి భాస్కరరావుగార్లను నేడు వుదయమున 11 గంటలకు పాలకొల్లు పోలీసు సబుయిన్‌స్పెక్టరు దేశరక్షణ నిబంధనలలో 129 వ నిబంధన ప్రకారము అరెస్టు చేశారు. వారి నిద్దరిని పోలీసువారు వెంటనే యేలూరు తీసుకొని వెళ్లారు.

ఏలూరు, ఆగస్టు 30:—

పాలకొల్లు పురపాలక సంఘాధ్యక్షులును, కేంద్రశాసనసభాసభ్యులునూ యైన శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు నేటిదినం అరెస్టుచేయబడి యిచటకు గొనిరాబడిరి.

గుడివాడ

ఆగస్టు 30 —ఇదివరకు ఇండియా రక్షణ చట్టము క్రిందవారిస్వగ్రామమైన ఉరుటూరు నందు నిర్బంధింపబడిన శ్రీ మానికొండ సత్యనారాయణ శాస్త్రిగారిని 26 ఇండియా రక్షణ చట్టము క్రిద అరెస్టుచేసి గుడివాడ పోలీసువారు తీసికొని వచ్చిరి. గుడివాడ సబుజైలునందు రిమాండునం దుంచిరి.

గుంటూరు

ఆగస్టు 29 — గుంటూరు హిందూకళాశాల, న్యూక్లియస్ 27 వ తేదీ గురువారము తెరువబడెను. కాని కళాశాలవిద్యార్థులు చాలమంది హిందూకళాశాల తరగతులకు హాజరు కాలేదు.

ఇతర కళాశాలల్లో విద్యార్థులు బాగానే హాజరగుచున్నారు పరిస్థితులు యిచ్చట చాల ప్రశాంతముగా నున్నవి.

నిన్నటిదినమున ట్రెజరి డిప్యుటి కలెక్టరు శ్రీయుత జె. సుబ్రహ్మణ్యముపంతులు గారు ఈ పట్టణములో నున్న 'పత్రికా' రచయితలకు పత్రికా నిబంధనములను గూర్చి విశదీకరించి చెప్పిరి. (స్వ. వి.)

కడప

ఆగస్టు 29 — కాంగ్రెసు నాయకులను ఏలాటి మరత్తులకు వెంటనే వదలవలెననియు, నిర్బంధవిధానమును తొలగింపవలె ననియు, ఇంకనూ కారాగృహములలో ఉన్న కమ్యూనిస్టుపార్టీ వారిని వదలివేయవలె ననియు, ఈయూరు కేసులోని ముద్దాయిలపై ఉరిశిక్ష రద్దుచేయవలెనని ప్రభుత్వమువారిని కోరుచూ యీదినం పోస్టాఫీసువద్ద జరిగిన బహిరంగసభలో తీర్మానములు ఆమోదింపబడెను. శ్రీ యన్. వరదారెడ్డిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ మోకా వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసించిరి.

ఆగస్టు 30—పత్రికా విలేఖరియు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులును అగు శ్రీ బి. రామశాస్త్రిగారిని ఇండియా రక్షణ చట్టముక్రింద జమ్మలమడుగు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు మొన్నటిదినము అరెస్టుచేసి జమ్మలమడుగు సబ్‌జైలులో రిమాండునందుం చియున్నారు.

ఉరుటూరు

ఆగస్టు 27 — కామలాపురం సబుతాలూకా ఉరుటూరుగ్రామములో శ్రీ యస్. కొండారెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగసభలో నిర్బంధ విధాన మునకు అసమ్మతి తెలుపు తీర్మానం గావింపబడెను.

శ్రీకాకుళం బార్ ఎస్సోసియేషన్ అసమ్మతి

శ్రీ బరాటం వెంకటరమణయ్యశెట్టిగారి యధ్యక్షతను శ్రీకాకుళం బార్ ఎసోసియేషన్ సమావేశమై వివిధప్రాంతములందు ప్రజలు చేయుచున్న అరాచకపు చర్యలను ఖండించుచూ జాతీయనాయకులను శిక్షించినందువలన దేశములో కలిగిన సంచలనమును తొలగించుచూ రాచకీయప్రతిష్టంభనమునుకూడ వేగముగా తొలగించమని తీర్మానించిరి. (స్వ. వి.)

బాపట్ల

ఆగస్టు 29 — బాపట్ల వాస్తవ్యులు శ్రీ లక్కరాజు భార్గవ మనోహరరావు, శ్రీ స్థానం పార్థసారధి, శ్రీ కప్పగంతుల శ్రీరామమూర్తిగార్లపై డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 35, 38 సెక్షనుక్రింద ఒంగోలు జాయింటు మేజస్ట్రేటు కోర్టులో చార్జీదాఖలు చేయబడెడ వీరి విచారణ బాపట్లలో 9-9-42 తేదీకి వాయిదా వేయబడెను.

భీమవరం

భీమవరంలోనూ, ఆకివీడులోనూ మొన్న 17వ తేదీని జరిగిన అల్లరుల సందర్భములో, ఇప్పటికి దాదాపు 29 గురను భీమవరం అల్లరుల సందర్భములోనూ, 43 మందిని, ఆకివీడు అల్లరుల సందర్భములోను అరెస్టుచేసినట్లు తెలియుచున్నది. వారందరినీ రిమాండుచేసినారు. ఇంకా ఎంక్వయిరు జరుగుచున్నది.

విజయనగరం

ఆగస్టు 30:—విజయనగరం కాలేజీవద్ద ఈనెల 27 వ తేదీని 13 మంది అరెస్టుచేయబడిరి. వారిని మొన్నటిదినమున పేర్లవారిగోట భవనములో శ్రీడివిషనలుఆఫీసరువారి ఎదుట విచారణచేసిరి, అరెస్టు కాబడిన వారిలో నాయకులైన శ్రీ డి. పి. శాస్త్రి గారిని హిందూదేశ రక్షణచట్టముక్రింద 6 మాసములు సి. క్లాసు కఠినశిక్షకు రు 200/-లు జరిమానా, జరిమానా చెల్లించనిచో మరి ఒకనెల ఖైదు విధించిరి. మరి 12 మందికి 4 మాసములు సి. క్లాసు కఠినశిక్ష విధించిరి. ఈ శిక్షింపబడినవారిలో బయటివారు, విద్యార్థులు కలరు. శిక్షింపబడిన 13 మంది నిన్నటి తెల్లవారుఝామున విశాఖపట్టణం సెంట్రలుజైలులునకు తీసుకొనిపోబడిరి.

కళాశాలకు సెలవు

విజయనగరం రాజసోదరికి మద్రాసు అడయారులో వివాహసందర్భమున ఆంగ్ల కళాశాలకు వారము దినములు సెలవు ఇవ్వబడినది.

నరసాపురం

ఆగస్టు 30:—పెయిలరోన్నత పాఠశాల బాలురు సమ్మెమాని స్కూలుకు యిప్పుడు పోవుచున్నారు. కమిటీ అధ్యక్షులైన శ్రీయుత పి. ఎమ్. నాయక్ ఐ. సి. యస్. గారు బాలురను పిలిచి తమ కోరిక అనగా నాయకుల నందరను కారాగారము పంపినందుకుగాను తమయొక్క అసమ్మతినిగూడా తెలుపుట నెరవేరినది గాన బాలురందరు యిక సమ్మెమానిపాఠశాలకు పోవలెననియు, అట్లుచేసిన వారిమీద యేవిధమైన చర్యను తీసుకొనరనియు బోధించిరి. అట్లే బాలురు సమ్మెమానిస్కూలుకిప్పుడుపోవుచున్నారు.

పాకాల

చిత్తూరు, ఆగస్టు 30:—

నిన్నటి దినము తిరుపతి పోలీస్ ఇన్‌స్పెక్టరుగారు కొందరు సిబ్బందీలతో కలసి పాకాలలోనుండు డిస్ట్రిక్టుకిసాన్ కార్యాలయమును శోధనచేసినట్లును, నచ్చట పాతరికార్డులను కొన్నింటిని తీసుకొనిపోయినట్లున్ను తెలియవచ్చినది.

చిత్తూరు

చిత్తూరు, ఆగస్టు 29:—

14-8-42 తేదీన పలమనేరిలో సమావేశమైనసభలో కాంగ్రెసు ఉద్యమములను గూర్చి మాట్లాడిన శ్రీకృష్ణమూర్తిరావుగారు అరెస్టుచేయబడి చిత్తూరు డిప్యూటీమాజిస్ట్రేటుగారిచే నీదినము 3 నెలలు శిక్ష విధింపబడిరి.

కుప్పంలో

జిల్లా కాంగ్రెసుసంఘ సహాయకార్యదర్శి శ్రీ డి. శ్రీనివాసఅయ్యంగార్, అడ్వొకేటు మొన్నటిదినము కుప్పంలో జిల్లామేజిస్ట్రేటుగారి నిషేధపుటుత్తరువు నుల్లంఘించిసభలో మాట్లాడినందుకు అరెస్టుచేయబడి మొన్నటి రాత్రి 10 ఘంటలకు చిత్తూరుకు తీసుకొని రాబడిరి.

కుప్పంలో అరెస్టుకాబడిన శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ అడ్వొకేటుగారిని నిన్నటి దినము చిత్తూరు డిప్యూటి మాజిస్ట్రేటు గారు విచారించిరి.

మాజిస్ట్రేటుగారు శ్రీ అయ్యంగారికి 6 నెలలు శిక్షా 200 రూ. లు జరిమానా, అపరాధము చెల్లించనిచో మరి రెండు నెలలు శిక్షను విధించుచు, ఏ. తరగతి నిచ్చిరి. రేపటికి వీరు అల్లిపురమునకు గొనిపోబడుదురని తెలియుచున్నది.

రాజమండ్రి

ఆగస్టు 30:—రాజమండ్రికి 12 మైళ్లలో వున్న రాజానగరం పోలీసు స్టేషను జ్యూరిసడిక్షన్‌లో వున్న దోసకాయలపల్లి గ్రామంలో గవర్నమెంటువారికి చెందిన 70 ఈతచెట్లు నరకివేసినందులకు రాజమండ్రి సర్కిల్ ఇన్‌స్పెక్టరు డి. సుబ్బారావుగారు మారిన సత్యనారాయణ, పోలిన ప్రకాశం అను యిద్దరిని యిండియా సంరక్షణ రూల్సు క్రింద ఈనెల 27 తేది అరెస్టు చేసిరి.

ఆగస్టు 29:—టి. గురువులు, జె. పైడయ్య, బి సింహాచలం, ఆర్. అప్పలస్వామి, డి. శ్రీరాములు, ఆర్. జగ్గారావు, అను ఆరునురు రాజమండ్రిలోని కసాయి దుకాణమునకు వెనకవైపునున్న తెలిఫోను తీగలను తెంపిన నేరమునకుగాను సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. సుబ్బారావుగారు వారిని 26 వ తేదీని అరెస్టుచేసిరి.

వీరిని ప్రస్తుతము రాజమండ్రి సెంట్రలు జయిలులో నుంచి.

శ్రీ సూరంపూడి శ్రీహరిరావు, శ్రీ పాల కోటేటి సూర్యప్రకాశరావుగార్లపై పెట్టిన కేసు ఈనెల 31 వ తేదీని విచారణ జరుగునని తెలియుచున్నది.

కోవూరు

ఆగస్టు 30:— బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ నరసింహముగారు 16-8-42 తారీకున డిఫెన్సు రూల్సు క్రింద అరెస్టుచేయబడి కొవ్వూరు సబుజైలునం దుంచబడిరి. వారిని 27-8-42 తారీకున కొవ్వూరు సబుడివిజనల్ మాజిస్ట్రేటుగారు బెయిలుపై విడుదలచేసిరి. కేసు విచారణకు 31-8-42 తారీకుకు వాయిదా వేయబడెను. కాని 28-8-42 రాత్రి 11½; 12 ప్రొంతమున జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారివద్దనుంచి డిఫెన్సు ఆఫ్ యిండియా రూల్సుక్రింద వారంటు జారీచేయబడి నరసింహముగారు అరెస్టు చేయబడి ఏలూరు తీసుకు వెళ్లబడిరి. అచ్చట సబుజైలునం దుంచెద రని తెలియుచున్నది.

కాకినాడ

ఆగస్టు 30—శ్రీ నంబూరు వి. వి. సత్యనారాయణగారిని పోలీసువారు నిన్నటి దినం బిక్కవోలులో దేశరక్షణ చట్టంక్రింద అరెస్టుచేసిరి.

మదనపల్లె

ఆగస్టు 29:—మదనపల్లి పట్టణ కాంగ్రెసు సంఘపు కార్యదర్శి గారును, ఆంధ్రపత్రిక ఏజెంటును, అయిన శ్రీ నూతి రాధాకృష్ణయ్యశెట్టిగారు ఆక్షేపణకరమైన ఉపన్యాసము నిచ్చినందున పోలీసులచే అరెస్టు చేయబడిరి. నేటిదినము జాయింటు మేజస్ట్రేటు శ్రీ యస్. ఎ. యం. ఖాన్‌గారు విచారణ చేసి 9 నెలలు కఠినశిక్ష విధించిరి

చోడవరం

ఆగస్టు 30:—29-8-42 తేదీ సాయంత్రం చోడవరం జవ్వారిహోలు ఆవరణ యందు "ప్రస్తుత ఉద్యమమును"గూర్చి ఉపన్యసించిన శ్రీ దినుమర్తి వెంకటరామస్వామి బి.ఏ. బి.యల్., యం.యల్.ఏ. గారు యీరోజు వుదయం డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద అరెస్టుచేయబడి నర్సీపట్నం సబుకలెక్టరుగారివద్దకు తీసుకొనిపోబడిరి.

తునిలో 144 సెక్షను

ఆగస్టు 30:—క్రిందటి ఆదివారంరోజున యీపట్టణముకు 10 మైళ్లలోపుగా ఉత్సవములు తాళి ఊరేగింపులు గాని, సభలు గాని జరిగించునపుడు, శాంతిభద్రతలకు భంగము లేకుండా నిర్వర్తించవలెననియూ, ఆలాగు లేనియెడల 144 సెక్షను చర్య తీసుకొనెదరని యు చాటింపబడెను.

ఏలూరు

ఆగస్టు 28:— ఏలూరుతాలూకా కాంగ్రెసు వలంటీరుదళ ఆర్గనైజరు శ్రీ వడ్లపట్ల మాణిక్యాలరావుగారు నేడు ఏలూరు సబుడివిజనలు మేజస్ట్రేటు రావు సాహెబు బి. పాపరాజుపంతులు గారిచే డిఫెన్సు రూల్సు 38 (5) క్రింద 1 సం॥ కఠినశిక్ష విధింపబడిరి. వీరికి 'సి' క్లాసు ఒసంగబడెను.

అమలాపురం

ఆగస్టు 28:— గున్నేపల్లి కాపురస్తులు శ్రీ గొల్లకోటి నరసింహమూర్తి (తాలూకా కాంగ్రెసుకమిటీ ప్రెసిడెంటు) గున్నేపల్లి కాపురస్తులు శ్రీ గొల్లకోటి సోమరాజుగారిని ఉప్పలగుప్తం సబ్‌యిన్‌స్పెక్టరుగారు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద నిన్న ఎరస్టుచేసిరి.

ఆంధ్రమహాసభ వర్కింగు కమిటీ మెంబరున్నూ, ఎ. పి. సి. సి. మెంబరు, మద్రాసు కార్పొరేషను లేబరు యూనియన్ జనరల్ శెక్రటరీయున్నూ అయిన టి. వి. రాఘవాచారిగారు తమ స్వగ్రామమైన కడలియందు ది 13-8-42 తేదీని అరెస్టుకాబడి 25-8-42 వరకు రిమాండునందుంచబడిరి. ది 27-8-42 వ తేదీని అమలాపురం సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారి ఎదుట విచారణ కొరకు తీసుకొని రాబడిరి.

'వెన్నెల పత్రిక'

అమలాపురం, ఆగస్టు 29:—

అమలాపురంనుంచి ప్రకటించబడుచున్న జాతీయ తెలుగు పక్షపత్రిక, వచ్చేపక్షమునుంచి ప్రభుత్వనిర్బంధ విధానమున కసమ్మతిగా సంపాదకీయములేకుండా ప్రకటించబడునని సంపాదకులు తెలియజేయుచున్నారు.

న్యాయవాది వృత్తిమానుకొనుట

ఆగస్టు 27:—కోటిలకుంట్ల గ్రామంలో యుండు శ్రీయుత బి. వి సుబ్బారెడ్డి బి. ఎ. బి. యల్. (కర్నూలు జిల్లాబోర్డు ప్రసిడెంటుగారు) ప్రస్తుతం ప్రభుత్వ నిర్బంధ విధానమునకు అసమ్మతి తెలుపుటకై కోర్టుకు పోవుట మానుకొని యున్నారు. (స్వ. వి.)

చీరాలలో ప్రయాణ అసౌకర్యాలు

ఆగస్టు 27:-ఈపూరికి టిక్కెట్లు యివ్వనందున ప్రయాణికులు చాలా అవస్థపడుచున్నారు. బస్సులకు టైర్లు దొరకనందున బాపట్ల, యింకొల్లు, చిలకలూరుపేటకు పోవు బస్సుల రాకపోకలకు చాలా ఆటంకము కలుగుచున్నది. యిందువల్ల బస్సు యజమానులేగాక ప్రజలు చాలా కష్టపడుచున్నారు.

కమ్యూనిస్టులపై వారంట్లు రద్దు

ప్రభుత్వమువారి ఉత్తరువులు

ఏలూరు, ఆగస్టు 30:—

ఇదివరలో ప్రభుత్వమువారిచే అరెస్టు చేయ ప్రయత్నింపబడిన, కమ్యూనిస్టుపార్టీ సభ్యులైన శ్రీ ఉద్దరాజు రామం, సంకు అప్పారావు, ప్రేరేపమృత్యుంజయుడుగార్లపై గతసుమారు 2 సంవత్సరములనుండి జారీ చేయబడి అమలులోనున్న వారంట్లు ప్రభుత్వమువారు ఉపసంహరించు కొనినందున వీరు బయటకువచ్చి ప్రచారము చేయుచున్నారు.

ఇదివరలో అరెస్టుచేయబడి, వేలూరు డిటెన్షన్ కాంపునుండి 1 సంవత్సరం క్రితం పారిపోయి, నేటివరకు పోలీసువారికి దొరకకుండా తిరుగుచుండిన శ్రీ దాట్ల సూర్యనారాయణరాజుగారి మీద యుండిన వారంటు, డిటెన్షన్ ఆర్డరు ప్రభుత్వమువారు ఉపసంహరించుకొనిరి.

ఇదివరలో బల్లారికాంపు జైలునుండి పారిపోయిన శ్రీ పి. వి. శివయ్య, (గుంటూరు) గారిపైనను, గత 2 సంవత్సరములనుండి పోలీసువారికి దొరకకుండ తిరుగుచున్న శ్రీ బసవ పున్నయ్యగారి (గుంటూరు) పైనను కూడ యున్న వారంట్లు ప్రభుత్వం వారు రద్దుచేసి రని తెలియుచున్నది.

మద్రాసు కమ్యూనిస్టు కుట్రకేసు ఖయిదీయైనట్టియు, బల్లారి జైలుకు తీసికొని వెళ్లుచుండగా, మధ్యతోవలో రైలులోనుండి పారిపోయిన శ్రీ వి. హనుమంతరావు, లేక వేములపల్లి ఆంజనేయులుగారిపై యున్న వారంటు కూడ రద్దుచేయబడెను.

పెండ్లి మోసము

ముద్దాయిలకు శిక్ష

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, ఆగస్టు 27:—

మంగలికులమునకు జెందిన ఒక బాలికను తంబళ్లకులమునకు జెందినదని ఒక తంబళ్లకులస్థునకు వివాహముజేయ నిర్ణయించి మోసగించినటుల యిచటి జాయింటు మేజస్ట్రేటు గారగు శ్రీ యస్. సుబ్రహ్మణ్యం, ఐ. సి. యస్. గారి యెదుట ఒక కేసు సెక్షను 420 ఐ. పి. సి. క్రింద విచారింపబడి తీర్పొసంగబడెను.

కేసు వివరములు

తిరుపతి నాస్తవ్యులగు బలిజె మునిరత్నం బలిజెనరసమ్మ, మంగలి సుబ్బమ్మ అను వారలు, సుబ్బమ్మ రెండవకూతురగు సరస్వతి అను బాలికను తాము తంబళ్లకులస్థుల మని నమ్మించి, యీ జిల్లాయందలి కోవెలకుంట్ల తాలూకా దొర్నిపాడు గ్రామీయుడగు తంబళ్ల వీరయ్య అను వారికి రు 250/- బుచ్చుకొని జులై మాసమునందు మాధ్యాంతరము వివాహముజేయ నిర్ణయించిరి. డబ్బుదీసుకొని, ఆబాలికను వీరయ్యగారి తావునకే వదలి వెళ్లిరి, అనంతరము ఒక వారమునకు ఆ బాలిక తల్లి ఆగ్రామమున కేతెంచి, దేహము సుస్తీగా యున్నదని ఒకనాటిరాత్రి బయటపరుండి, తల్లి, బిడ్డ యిరువురును ఎవరికిని దెల్పక పరారియై వెళ్లిపోయిరి. ఆ విషయమును కోయిలకుంట్ల పోలీసువారికి దెలియపర్చగా, కోయిలకుంట్ల పోలీసు సబ్ యిన్స్పెక్టరుగారు దర్యాప్తుగావించి, వారందరిని తిరుపతియందు గన్గొని, అరెస్టు జేసి రి. యిచటికి దెచ్చి, జాయింటు మేజస్ట్రేటుగారి తావున, సెక్షను 420 ఐ. పి. సి. క్రింద మోసమొనర్చినందులకు కేసుపెట్టిరి.

శిక్షలు

కేసును విచారించి ఆ బాలిక తల్లియగు సుబ్బమ్మకు ఆరుమాసముల శిక్ష రు. 300/-ల జరిమానాయున్ను, జరిమానా చెల్లించని ఎడల మరి ఆరుమాసముల అదనపు శిక్షను విధించిరి. బలిజె మునిరత్నం, బలిజె నరసమ్మకును, బాలిక సరస్వతికిని, చెరి ఆరు మాసముల శిక్ష, రు. 50/-ల జరిమానాయున్ను, జరిమానా చెల్లించని ఎడల మూడు మాసముల అదనపు శిక్షను విధించిరి.

పోలీసు ప్రాసిక్యూటింగు సబ్‌యిన్స్పెక్టరు యగు శ్రీ పి గోవిందరాజులు నాయుడుగారు ప్రాసిక్యూషను తరపున కేసును నడిపిరి. ముద్దాయిల తరపున ఎవరును వాదించలేదు.

రాజధాని గ్రామోద్యోగుల మహాసభ

తాడిపత్రి, ఆగస్టు 29:—

చెన్నరాజధాని గ్రామోద్యోగుల మహాసభ సెప్టెంబరు 9 వ తేదీన తాడిపత్రిలో పినాకినినది శ్రీరామలింగేశ్వరఆలయములో జరుగునని సంఘం కార్యదర్శి ప్రకటించుచున్నాడు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 31:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	51-0-0 51-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	96-0-0 98-8-0
ఎక్సెల్లర్	99-0-0 100-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-6-9 12-10-9
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	180-0-0

చక్కెర

"సమస్తిపూరు"	37-4-9
"చెన్‌పాతియా"	37-11-9
"హరినగర్"	37-11-9

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, ఆగస్టు 31:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై.	
64/2 నిప్పాన్ చలవరకం	19-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)	
పూజి 39-0-0 (150 సెం. 1) జోతి	40-0-0
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	47-0-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
మధురమిల్లు నూలు 20" సెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	10-12-0
40 సెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	8-15-0
60 సెం (5 పౌనులు) బూడిదరంగు	14-0-0
80 సెం (5 పౌనులు)	18-2-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు	
20 కొచిన్ (10 పౌ॥ కట్ట)	10-8-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	10-12-0
40 సెం రంగవిలాస్ (10 పౌ)	17-10-0
40 సెం కామధేను (10 పౌను)	17-10-0
60½ సెం పయనీరు (5 పౌ)	14-1-6
60 సెం కొతారి	14-1-0
60 సెం ఇతర రకాలు (5 పౌ)	స్టాకులేదు
80 సెం. పయనీరు (5 పౌనులు)	19-0-0
80 సెం.	18-6-0
100 సెం. పయనీరు ,,	29-0-0
,, ఇతర రకాలు ,,	27-8-0
28 సెం (10 పౌ)	14-7-0
30 సెం ,,	14-10-0
32 సెం ,,	14-15-0

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా శిరోజములకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, చేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకవేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును. వెల సీసా 12 అణాలు.

కృష్ణవేణి:

రీటా చక్కని సువాసనకలిగి, మనస్సునకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలవెంట్రుకలను రాలకుండజేసి, క్రొత్త వెంట్రుకలను పెంచుటకు రీటా సాటిలేని హెయిర్ టానిక్ అని నిస్సందేహముగ చెప్పగలను.



రీటా
హెయిర్ టానిక్

రు 10,000 ల విలువగల గడియారములు ఉచితం

ఒక ఫ్యాన్సీ మ్యూటో రిస్టువాచి, ఒకతులం కెమికల్ బంగారము ఉచితము. మా కలాలేల్ (రిజిస్టర్డు) వాడినచో తలవెంట్రుకలు తుమ్మెద రెక్కలవలె నల్లబడును జీవితాంతము వరకు ఆ విధముననే యుండును. ఇది మా స్వామిజీ యొసంగిన ప్రసాదము. దీనివల్ల మెదడు బలపడును. నేత్రదృష్టి హెచ్చును. ఈ నూనెను విస్తారముగా వ్యాప్తిగావించుటకు ఒక ఫ్యాన్సీ మ్యూటో రిస్టువాచ్ ఒక తులం కెమికల్ బంగారు ప్రతి బుడ్డితో ఉచితముగా నిచ్చుచున్నాము. బంగారు నిజమైన బంగారువలె నుండును. అన్నివిధము లయిన ఆధారనాములు చేయించవచ్చును.

మరా:—సరుకు నచ్చనిచో పూర్తి వెల వాపసు చేయబడును. ఒకేసారి 3 బుడ్లు కొనువారికి పోస్టేజి ఉచితమే కాకుండ 3 మ్యూటో రిస్టువాచీలు, 3 తులములు కెమికల్ బంగారు యిణముగా యిచ్చెదము. 3 బుడ్లు ఖరీదు రు. 5/- ఒక్కబుడ్డి వెల రు. 1-15/- పోస్టేజి వేరు. f (2-108)

KAILASHPATI AUSHDHALAYA (A. Pt. M) P. B. 232, Lahore

మీలో ప్రతి ఒక్కరూ రు. 2000/-ల మొత్తం బహుమతిని పొందగల పోటీ ఇది ఒక్కటే.

నిబంధనలను వివరములను జాగ్రత్తగా చదవండి.

పోటీ నెం. 38.) (ఆఖరు పోస్టింగ్ తేదీ 15-9-1942.



అన్ని సరియైన 13 ప్రైజులు పంచబడును. ఈ దిగువ ప్రైజులన్నియు ఆయా గెల్చువారులకు గ్యారంటీ చేయబడినవి. వసూలును బట్టి అవి యెన్నడునూ మారవు.

బాంబాయి ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్టు చేయబడిన మా సీల్డుసొల్యూషనుతో సరిగానుండు అన్ని సరియైన సొల్యూషను పంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు రు. 2000/-

రూ. 100/-ల బహుమతి యే రెండు వరుసలైన సరిగానున్న ప్రతివారికి
రూ. 20/-ల బహుమతి యే 1 వరుసయైన సరిగానున్న ప్రతివారికి
రూ. 5/-ల బహుమతి మొదటి రెండు అడ్డపుఅంకెలు సరిగానున్న ప్రతివారికి

ఈ చదరములో 6 మొదలు 21 వరకు గల అంకెలను వాడి వేసిన అంకె మళ్లీవేయకుండ, ప్రతి కాలము వరుసయున్ను, రెండు హైమూలలు కూడినమొత్తం 54 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ 1942 సెప్టంబరు 15

ఎంట్రీలు 1942 సం॥ సెప్టంబరు 19-వ తేదీవరకు తీసుకొనబడును. తర్వాత వచ్చిన యేయెంట్రీగాని విచారింపబడదు.

ఫలితములు 1942 సం॥ సెప్టంబరు 30-వ తేదీన పోటీదార్లకు పంపబడును. ఫలితములు చేరనిచో ఒక వారము రోజులలో మాకు తెలియపర్చవలెను.

ప్రవేశరుసుము:—ఒక యెంట్రీకి 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

నిబంధనలు:— పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైనను పంపవచ్చును. రసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారా పంపి, యం. ఓ. రసీదును యెంట్రీలతో పంపవలెను. ఈపోటీలో అన్నీ సరియైన ప్రైజులు గెల్చువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రు. 26000/- లకు హెచ్చుగాని తగ్గగాని యగును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి ఆరకు, సంఖ్యకు సరిగా నున్న సొల్యూషను మాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపిన యెంట్రీలకు వరుస నెంబరు వేసి అందులో పంపిన ఎంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీ అడ్రెసు వ్రాసిన కవరును పంపవలయును. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన మరకు. మీ జవాబులను, రుసుమును పంపు చిరునామా.

Sealed Solution to Contest No. 35

1st Row	5	12	11	18
2nd Row	10	19	4	13
3rd Row	14	7	16	9
4th Row	17	8	15	6

The Manager,
The National Distributing Co.
Mherwan Building, (A.P.M.) Sir Pherozeshah Mehta Road, Fort, BOMBAY

బొంబాయి కలెక్టరుగారిక్రింద యీ కాంపిటీషనుకు లైసెన్సు పొందబడినది.

Keep AWAY THOSE Germs
నిరంతరము వాడవలసినది
కేరళ
COAL TAR SOAP
CARBOLIC
KERALA SOAP INSTITUTE, CALICUT
కేరళ కోల్‌టార్ సోప్
వ్యాధి క్రిములను సంహరించును

MENSO
మెన్‌సో ఎంతకాలమునుంచి లభించు శాయింపనవసరే, రక్తపరచును రు 2 లిలర్టి—సుఖదాయకమైన జంతువనిర్మాణము రూ 2 Dr C Bhattacharjee H.M.D 40 యేండ్ల అనుభవము 264, Dasaswamedh Rd, Banares City.

Allenburys
Glycerine & Black Currant PASTILLES
మీ గొంతుకకు
అలెంబరీస్ పాస్టిలెస్
వాడుము.
P8 I. 87

జ్వర పరిశోధననుండి తెలుపబడిన విషయములు
స్వస్థశక్తి రుటకు ఆహారము ముఖ్యముగా తోడ్పడును
జనులకు జ్వరమునుండి గలుగు ఆపదను గురించి డాక్టర్లు కొన్నివిషయములను కల్లడించినారు. ఉష్ణము హెచ్చుట, భరింపనంతటి తలనొప్పి, ప్రారంభమున కొంచెము చలినేసి తరువాత దేహము వణకుటట్లు చేయుట ఇవే జ్వరలక్షణములు. దీనికి కారణము జ్వరపువిషము నరమ్నాయువులలో అతివేగముగా ప్రవహించి పకలావయవములను బలహీనపరచును.
సాధారణ ఆహారమే జీర్ణమగుటకు కష్టముగా నున్నప్పుడు అలసిన అవయవములకు తిరిగి శక్తిని చేకూర్చుటట్లు అనునదే గొప్ప ప్రశంస. హార్లిక్స్ తగుమైన ఆహారమునియు, జీర్ణశక్తికి ఏలాటి హాని గలుగజేయదనియు, సత్వర నిచ్చునదనియు బుజువుపరుపబడినది తేర్పడకాలమును తగ్గించును. సులభముగా జీర్ణమగును
హార్లిక్స్
HORLICKS
తిరిగి బలమును, శక్తిని చేకూర్చును

Rs 5000 REWARD
దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కగు శాశ్వతము కలిగించితిమి.
గుణములేమనగా డబ్బు జాగరుచేసుటకు గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును 60 మాత్రలు రు 5, ఆర్డరులకు పెంబెడ్ క్రీమ్ రు 3 సిపా (సైకాతము)
Dr A. S Murthy, Chicacole.

ఘనసార చందిని
శరీరారోగ్యమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరారోగ్యములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును సీసా 1-కి రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకం. అనుపానమునకు చందిని అత్తరుసీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేవి, నెల్లూరుజిల్లా.
నెం 3

సేవాగ్రామ ఆశ్రమ వాసుల అరెస్టులు

బొంబాయిలో జాతీయ పతాకోత్సవం జరుపవ ప్రయత్నం అరెస్టులు

సంయుక్తరాష్ట్ర గ్రామంలో తుపాకికాల్పులు

లఖ్నో, ఆగస్టు 30:—
సంయుక్తరాష్ట్ర ప్రభుత్వం ఇట్లు ప్రకటించుచున్నది.
ఆగస్టు 28, 29 తేదీ రాత్రి తుండ్ల హత్రాస్ స్టేషనులమధ్య సుమారు 200 మంది గల గుంపు ఒక స్టేషనుపై దాడిగావించ యత్నించినపుడు పోలీసులు తుపాకులు ప్రేల్చుట జరిగెను. ఈ కాల్పులమూలమున 9 మంది హతులైనట్లు నమ్మబడుచున్నది.
బస్తి, ఆగ్రాజిల్లాలలో కొన్ని గ్రామములపై సాముదాయక జరిమానాలు విధింపబడెను. ఇతరత్ర పరిస్థితులు శాంతంగా నున్నవి.

మధ్యరాష్ట్రం:

సేవాగ్రామం ఆశ్రమవాసుల అరెస్టు

వర్ధాగంజ్, ఆగస్టు 30:—
సేవాగ్రామం ఆశ్రమవాసులు నలుగురు శ్రీ భన్నాలీ శ్రీమన్నాలాలు పాశ్రీ మోహన్ సింగు శ్రీ రమణభాయి అనువారిని వర్ధాలో పోలీసులు నిన్న అరెస్టుచేసిరి.
అంజీఅనే గ్రామంలో 4 గురు కాంగ్రెసు వారులుకూడ దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడిరి.

బొంబాయి:

బొంబాయి రాష్ట్రంలో సౌమ్యస్థితి

బొంబాయి, ఆగస్టు 30:—
ఈవళ బొంబాయి రాష్ట్రమంతటను పరిస్థితులు శాంతంగా నున్నట్లు ప్రచురణ శాఖ డైరెక్టరు జారీచేసిన పత్రికాప్రకటన దెలుపుచున్నది.
కైరాజిల్లాలో ఆగస్టు 17 వ తేదీని రాజీనామాపంపిన ఒక గ్రామోద్యోగి ఆగస్టు 26 వ తేదీని స్వంతముగా మఫ్లుతుదారు ఎదుట హాజరై తన రాజీనామాను యిష్టముతో లిఖితపూర్వకముగా ఉపసంహరించుకొన్నాడనికూడా ప్రకటన దెలుపుచున్నది.

జాతీయపతాకం ప్రతిష్ఠింప యత్నించిన కాంగ్రెసువాదుల అరెస్టులు

బొంబాయి, ఆగస్టు 30:—
ఈవారళ బొంబాయి నగరంలో పలుతావులందు జాతీయపతాకోత్సవాలు జరుపుటకు యత్నములు జరిగినపుడు డా॥ సాతే గారితో సహా 12 మంది కాంగ్రెసువాదులు అరెస్టు చేయబడిరి. ముందు జాగ్రత్త యేర్పాట్లు చేసియుండిన పోలీసులు ఆయా స్థలాలకు హాజరై పతాకోత్సవాలు జరుగకుండా ఆపిరి. పలుస్థలాలలో గుమిగూడియుండిన జనసమూహాలను పోలీసులు తరిమివేసిరి.
డా॥ సాతేగారు అరెస్టు చేయబడిన లాల్‌బాగ్ ప్రాంతంలో కొన్ని ట్రాము బండ్లు అటకాయింపబడెను. ఒక బస్సుమీద రాళ్లురువ్విరి. ఆచోట అంగళ్లు మూసివేయబడెను. కొన్ని టెక్సుటైలు మిల్లుల పనివారు మిల్లులు వదలి బయటవచ్చిరి. కాని ఎట్టి అల్లరి జరుగలేదు.

అహ్మదాబాదులో ఊరేగింపులు

అహ్మదాబాదు, ఆగస్టు 30:—
ఈ వారళ ఏడు ఊరేగింపులు జరుపబడెను. ఊరేగింపులలో పాల్గొన్న వారిలో చాలామంది పోలీసులు రాగానే చెదిరిపోయిరి. పోలీసులు కొందరిని అరెస్టుచేసిరి.

సింధురాష్ట్రం:

కాంగ్రెసు ప్రకటనలు పంచినందుకు అరెస్టు చేయుట

కరాచి, ఆగస్టు 29:—
కరాచినగర మేజస్ట్రీటుకోర్టు భవనమున యిద్దరు స్త్రీలు యీవారళ ఉదయం కాంగ్రెసు ప్రకటనలను పంచుచుండగా అరెస్టు చేయబడిరి.

నిబంధవిధానమును ఖండించుట

ప్రభుత్వంవారు కాంగ్రెసు నాయకులను అరెస్టుచేసి కాంగ్రెసు సంస్థలను ఆశ్రమ సంఘాలుగా ప్రకటించుటవల్ల దేశంలో ఏర్పడిన పరిస్థితి అనర్థదాయకము కాగలదనే భయమున్నట్లు 70మంది కరాచి అడ్వకేట్లు సంతకములతో జారీఅయిన ఒకప్రటకన దెలుపుచున్నది.

రెండో యుద్ధరంగం

—(11)—

బ్రిటిష్ నౌకాశాఖ కార్యదర్శి అభిప్రాయము

లండను, ఆగస్టు 30:—
బ్రిటిష్ నౌకాశాఖా ఆర్థిక కార్యదర్శి యును, పార్లమెంటు సభ్యుడును డి. హౌచ్. హోల్‌గారు గత శనివారంనాడు యిట్లు చెప్పిరి.
రెండోరంగం ప్రారంభింపవలెనని ఆందోళనచేసేవారికి నిజపరిస్థితులు బాగా తెలియవు. తాము మాట్లాడేది ఏమిటో తమకే తెలియకుండా వీరు మాటలాడుచున్నారు. అటువంటివా రందరును కొలది మాసాలలో ఈ రెండోరంగంగురించి ప్రస్తావించడం మానివేస్తారు. ఈరెండోరంగంపాట మానివేయని యెడల, మనకు మనమే అపకారం చేసికొని రష్యాకు కూడా అపకారం చేసినవారమవుతాము. మనము ప్రపంచములో అనేక ప్రాంతాలలో శత్రువు నెదిరించి అరడజను యుద్ధములను యేర్పాటు చేసియున్నాము. అయినప్పటికి ఇంకొక యుద్ధరంగంకూడా ఏర్పాటుచేయుటకు కావలసిన సన్నాహములన్నియు చేయుచునే యున్నాము. అయితే, మనము యీ క్రొత్త యుద్ధరంగమును ఎక్కడ ఎప్పుడు ప్రారంభిస్తున్నామో తెలిసికోవలెనని హిట్లరు కుతూహల పడుచున్నాడు

అమెరికాయున్నూ ఇంగ్లాండు నున్నా రష్యాకు ఏవిధంగా సహాయం చేయగలవో స్టాలినుకున్నూ ఇంక రష్యను నాయకులకున్నూ తెలియును. కాబట్టి, అవివేకమైన స్టాలినతృప్తిపడి ధైర్యంగా నమ్మియున్న సందర్భములో యీదేశములోని కమ్యూనిస్టులు రెండోరంగం ప్రారంభించవలసినదిగా ఆందోళన చేయుటలో అర్థంలేదు. వీరు యీ ఆందోళన చేయుటకు మూల కారణమైన దోషము ఎక్కడో ఉన్నది.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, ఆగస్టు 28:—
డి. రాజగోపాలనుగారు ఎగ్జిక్యూటివు ఇంజనీరు మదరాసు, ఎ. ఆర్. పి. నుండి తాడేపల్లిగూడెం మార్చబడిరి. వారిస్థానే సి. ఎస్. మానుగారు (బర్మా) మదరాసులో నియమింపబడిరి. వారు వచ్చువరకు ఆస్థానమున జి. ఎ. నరసింహారావుగారు నియమింపబడిరి.
బి. డబ్ల్యు. డేగారు నెలూరుకల్లా కలెక్టరుగ నియమింపబడిరి. అక్కడనున్న జె. సి. పుసుగారు కోయంబత్తూరుకు మార్చబడిరి.

సారధి పత్రిక ఆపుచేయబడినది

జబ్బల్‌పూరు, ఆగస్టు 28:—
మ॥రా॥ భూజీమంత్రియగు పండితద్వారకప్రసాద్ మిశ్రాగారి సంపాదకత్వమున వెలువడుచున్న హిందీవారపత్రిక "సారధి" ప్రచురణ ఆపివేయబడినది. (అ. ప్రె.)

ఉద్యమాన్ని అణచటానికి ప్రభుత్వము అవలంబిస్తున్న విధానమును యీ సంతకాలవారు ఖండిస్తున్నారు.

బెలుచిస్థాన్

బెలుచిస్థాన్‌లో అరెస్టులు

కరాచి, ఆగస్టు 30:—
బెలుచిస్థాన్ అంజుమాన్-ఇ-వతన్ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ సమద్ ఖాన్ గారు యింకా 6మంది వర్కింగుకమిటీ సభ్యులు బెలుచిస్థానులో దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడినట్లు యీవారళ ఉదయము సింధు అబ్జర్వరుపత్రికలో ప్రచురణమైన వార్త దెలుపుచున్నది. ఖాన్ అబ్దుల్ సమద్ ఖాన్ గారి యింటిని యింకాకొన్ని స్థలాలను సోదాచేసినట్లుకూడా యీవార్త దెలుపుచున్నది.

శ్రీ ఏ. ఆర్ శాస్త్రి యం. యల్ ఏ అరెస్టు

పెషావరు, ఆగస్టు 29:—
మధ్యరాష్ట్రం యం. యల్ ఏ. శ్రీ ఏ. ఆర్. శాస్త్రిగారు దేశరక్షణ నిబంధనల క్రింద అటక్ యీ యీవారళ ఉదయం అరెస్టు చేయబడినట్లు వార్త తెలుస్తున్నది. వారిని అజంఘరుకు పిలుచుకొనిపోతారు.

పంజాబు

సోషలిస్టుని అరెస్టు

లాహోరు, ఆగస్టు 29:—
శ్రీ బెనార్సీదాస్ అను లాహోరు సోషలిస్టుని అతడు ఆక్షేపణీయమైన ప్రకటన పత్రాలను ఉంచుకొని యుండెనను నేరమునకై పోలీసులు యీవారళ అరెస్టుచేసిరి.

సోషలిస్టులకు శిక్షలు

సుజన్వాలా, ఆగస్టు 29:—
సుజన్వాలా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దీహాలాలు నలిగారికి దేశరక్షణ నిబంధనల క్రింద ఒక సంవత్సరం కఠినశిక్ష విధింపబడెను.
శ్రీ సురాజ్ ప్రకాశ్ అను సోషలిస్టుకు 1 సంవత్సరం శ్రీ మురారిలాలు, శ్రీ మదనలాలు అను సోషలిస్టులకు చెరి 18 నెలలు శిక్ష విధింపబడెను. (అ. ప్రె.)

మిల్నాబేలో క్రొత్త జపాను సేనలు

శత్రువును వెడ గొట్టుయత్నం

జెనరలు మెకార్థరు ప్రకటన

నైరుతిపసిఫికునుండి వార్త: ఆగస్టు 31:—
నేడు జనరల్ మాకార్థరుగారు ఈక్రింది ప్రకటన గావించిరి:—
మిల్నాబేనుండి శత్రువు శీఘ్రముగా వెడలగొట్ట బడుచున్నాడు. ఆస్ట్రేలియా సేనలును, అమెరికా సైమానికులునుకలసి శత్రువును మిల్నాబేకు ఉత్తరమునవున్న ఇరుకు పాటి పీఠభూమిలోనికి నెట్టివేసిరి. ఇచ్చట శత్రుసైన్యములు శీఘ్రముగా క్షయమగుచున్నవి. శత్రువుల నష్టము అపరిమితముగా నున్నది. నీకటిలో కొంత సేనను శత్రువులు ఓడలలో తీసికొనిపోవుటవలన శత్రువుకు నాశము తప్పినది. శత్రుసపయిలు, యంత్రములు, టాంకులు గూడ నష్టమయ్యెను. పోర్టుమోర్సు బీని పట్టుకొనుటకు శత్రువు గావించిన నాల్గవ ప్రయత్నమీ విధముగా భగ్నమైనది.

నైరృతి పసిఫికు యుద్ధరంగం

ఆగస్టు 30:—
ఆదివారమునాడు అధికారు లీక్రిందీ ప్రకటన గావించిరి:—
న్యూగినీ తూర్పుతీరమున జపానువారికి నౌకలు అధికముగా నుండుటచే వారున్యూగినీపై తీవ్రమగు పోటు సాగించుచున్నారు. వాతావరణము ప్రతికూలముగా నుండుటచేత విమానదాడులు గావించుట కష్టమగుచున్నది. అధవా దాడులు గావించినను ఫలితము కలుగుటలేదు.

మిల్నాబేలో క్రొత్త జపానుసేనలు

గతరాత్రి (శనివారము) ఒక జపాన క్రూయిజరు, 8 డిస్ట్రాయర్లు మిల్నాబేలో ప్రవేశించెను. క్రొత్తసేనలను కొద్దిగా నడిపించియుండవచ్చును. ఇచ్చట భూమిమీద ఘోరపోరాటము సాగుచున్నది. కాని యుద్ధపర్యవసానము నిశ్చితముగా నుండులేదు. మన విమానములును, విమాన విధ్వంసక శతఘ్నికలును శత్రువుకు అపరిమితమైన నష్టము, జననష్టము కూడ కలుగజేసెను. వాతావరణము బాగుగా లేకపోయినను మన సైమానికులు ఒక శత్రు డిస్ట్రాయరును కనిపెట్టి దానిపై దాడిచేసిరి. బహుశః నది చెడిపోయి యుండును.

మిల్నాబేలో యింకా సేనలను జపాను దించవచ్చును

లండన్, ఆగస్టు 30:—
శనివారము రాత్రి చాలా జపానుసాపలు మిల్నాబేలో దిగినట్లు అధికారులు గావించిన ప్రకటనపై వ్యాఖ్యానము గావించుచు, వాతావరణ స్థితి యిప్పటివలె ముందు గూడ అధ్వాన్నముగా నుండుచో జపానువారు మిల్నాబేలో యింకా సేనలను దించవచ్చుననియు, ఇందువలన నీ ప్రాంతములో స్థితి విశేషముగా మారుననియు గొప్ప అధికారి ఒకడు చెప్పెనని నైరృతి పెసిఫిక్ రంగమునుండి వార్త వచ్చినది.
లే, సాలమువాలలో మిత్రమండలి పురోగామి స్థావరము లన్నిటి మీద జపానువారు పోటు ప్రారంభించిరని సైనికాధికారి చెప్పెను.

శత్రు విమానాశ్రయముపై దాడి

బూనాపద్ద మనవిమానములు క్రిందుగా ఎగిరివెళ్లి ఒక విమానాశ్రయముపై దాడి గావించెను. భూమిమీద ఆరు శత్రువిమానములు నాశమయ్యెను. మరికొన్ని చెడిపోయెను. విమానాశ్రయములో మూడు పెద్ద మంటలు లేచెను. మనల నష్టగించుటకైనను శత్రువులు ప్రయత్నింపలేదు. కకోడా ప్రాంతమున శత్రుదాడు లన్నియు మరలింపబడెను.

ఇతరప్రాంతాల వార్తలు

లే, సాలమువా ప్రాంతములు: ప్రధాన సేనలకు ముందున్న మకాములపద్ద సంఘర్షణలు జరుగుచున్నవి.
రాబాల్:—మన గొప్పరకపు బాంబర్లు ఒక శత్రువిమానాశ్రయముపై 10 టన్నుల ప్రేలుడు బాంబులు వేసెను. 6 శత్రు ఫైటర్లు అడ్డురాగా మనవారు వానిలో రెంటిని కూల్చివేసిరి. ఇంకా రెంటిని చెడగొట్టిరి బహుశః నివిగూడ నాశమైయుండును. మన కెట్టి నష్టము కలుగలేదు. మనవిమానములు కాపలాకాయుచుండగా 5 శత్రువిమానములు అడ్డువచ్చెను. వీనిలో రెండువిమానములను మనవారు పడగొట్టిరి.
సాలమనలయందలి చూకా:— రాత్రి సమయమున మన బాంబర్లు శత్రువిమానాశ్రయముపై మంటిగా బాంబులువేసి, చాల నష్టము కలుగజేసెను. శత్రువిమానములు అడ్డురాలేదు. మనవిమానము లన్నియు తిరిగి వచ్చెను.
అంబరు:—మిత్రమండలి విమానములు శత్రువుల పరుకుల నానపై దాడిచేసినవి, ఫలితములు తెలియలేదు. పరిశీలన తప్ప

రాస్‌ఎల్‌డాబాపై బ్రిటిష్ ఫిరంగులు

సిద్దిరహమాన్ రోడ్డుపై జర్మను మోటారులు నాశనం చేయబడుట

లండను, ఆగస్టు 30:—
రాస్ ఎల్ డాబాపద్ద జర్మనుల టాంకులను మరమ్మతుచేయు కార్ఖానాలు కలవు. సముద్రతీరమా నడుస్తున్న బ్రిటిషుయుద్ధనావలు ఆకార్ఖానాలమీదను యుద్ధసామగ్రుల కొంతీలమీదను శనివారం ఉదయం ఫిరంగిగుండ్లవర్షమును కురిపించెను.
ఆగస్టు 28 తేదీ 29 తేదీలయందు మధ్యరంగంలో మన గస్తీసేనలు శత్రువుల మరఫిరంగులస్థావరములపై దాడిజేసి చాలా నష్టమును కలుగజేసెను
యుద్ధరంగంలో ఉభయపక్షవిమానములు పోరాడెను. 30 శత్రువిమానాలు పడగొట్టబడెను. మరికొన్ని చెడగొట్టబడెను. ఇవి బ్రిటిషు నావలమీదకు దాడి జెడలివచ్చి యుండెను.

మాల్టాపై

మాల్టాపై శత్రువిమానదాడి కొలదిగా జరిగెను. ఒకశత్రువిమానం పడగొట్టబడెను. మరికొన్ని నష్టపరచబడెను.

సిద్దిరహమానురోడుమీద దాడి

ఫూకాకు సిద్దిరహమానుకు మధ్య నున్న రోడ్డుమీద బ్రిటిషు బాంబువిమానాలు దాడి జెడలెను. శత్రువుల మోటారు శకటముల మీద బాంబులు వేయబడెను.
టాబ్రూకు రేవులోకూడా బాంబులువేయబడెను. అచ్చట పెద్దమంటలు పైకిలేచెను.

బకింగుహాం కర్ణాటికు మిల్లులు

మదరాసు, ఆగస్టు 30:—
బకింగుహాం కర్ణాటికు మిల్లులందు పనివారు కొన్ని వేలక్రిందట లాకవుటు సమయం జీతాలకొరకై వేతనాలచట్టం 15 వ సెక్షను ప్రకారం దాఖలుచేసినకేసు లేబరు కమిషనరు ఎఫ్. ఆర్. బ్రిస్లి ఐ. సి. ఎస్. గారు నిన్న విచారించిరి. తిరిగి 2 వ తేదీకి వాయిదా వేసిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 31:— 12-30 గం.

సవరను 1-కి (బోరుధర)	40-14-0
సవరను 1-కి (చిల్లరధర)	41-0-0
బంగారు (రెడి)	
గోల్డుమోసా తులము 1-కి	54-12-0
సీమవెండి తులము 100-కి (రెడి)	86-12-0
వెండి తులం 1-కి	0-14-0

మదరాసు రేడియో

మంగళవారం, సెప్టెంబరు 1

(211; 48.78; 41 27; 60.98 మీటర్లు.)

వార్తలు:— తెలుగులో వార్తలు ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం. రాత్రి 7-25 ఆంగ్లమున వార్తలు ఉద. 8-0గం. మధ్యా 1-30 గం. సాయం. 6-30 గం. రాత్రి 9-20 గం. వాణిజ్యవార్తలు. సాయం. 6-40 గం. స్థానికవార్తలు, ప్రకటనలు రాత్రి 9-15 గం. బి. బి. సి. వార్తలు, 9-30 గం.
ప్రసంగాలు:—వర్తమానవిషయాల ప్రసంగం. (తెలుగు) ఉద. 7-40 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) సాయం. 4.0 గం అత్యరాజ్యాల ప్రచారంగూర్చి ప్రసంగం. రాత్రి 9-0 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) రాత్రి 7-10 గం.
సంగీతం:—శ్రీమతి జ్ఞాన, శ్రీమతి సుందరి (గాత్రం) ఉద. 8-0 గం. మధ్యా. 1-40 గం. ఆర్. గణేశన్ (గాత్రం) మధ్యా. 2-10 గం. రాత్రి 7-10 గం. సుశీలఅచ్చుత రామన్ (గాత్రం) సాయం. 5-0 గం. రాత్రి 9-30 గం. అప్పుడు ప్రకటించే కార్యక్రమం. సాయం. 5-45 గం. జంత్ర సమ్మేళనం. సాయం. 6-45 గం. కాకైకుడి సాంబశివయ్యరు (వీణ) రాత్రి 7-45 గం. నుండి 9-0 గం.
రికార్డులు:— ఉద. 7-0 గం; 7-50 గం; 8-40 గం; మధ్యా. 2-30 గం. సాయం. 4-30 గం; 6-15 గం; రాత్రి 9-45 గం.

ఈ ప్రాంతమునకు పశ్చిమమున మరి యేటి యుద్ధచర్యలు జరుగలేదు.

గూడాల్ కెనాలుపై జపానుదాడి 7 శత్రువిమానముల నాశము

వాషింగ్టను, ఆగస్టు 30:—
నౌకాశాఖవారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.
ఆగస్టు 29 తేదీన జపానువారు గూడాల్ కెనాలు సందలి మన స్థావరములపై రెండు సార్లు దాడిగావించిరి. మొదటిదాడిలో 6 శత్రువిమానములు పాల్గొనెను. 8 గంటలైన తరువాత జరిగిన రెండవదాడిలో 18 శత్రు బాంబర్లు పాల్గొనెను. 3 శత్రుబాంబర్లు, 4 శత్రు ఫైటర్లు, కూల్చబడెను. మనస్థావరములకు బహు స్వల్పనష్టము కలిగెను. అవి పెరికాలారి విమానముల కెట్టి నష్టముకలుగలేదు.

ప్రతి ఇంటిలో ముఖ్యమైనది
గృహిణుల కందరికి
501 స్పెషల్ చాల ముఖ్యమైనది, కారణము ఇంటిలో గుడ్డలను స్వల్ప కాలములోనే కష్టములేకుండ ఉతకవచ్చును. తెల్లవస్త్రములను తెల్లగా చేయును. ఇతర రంగుగుడ్డలకు, నాజూకైన గుడ్డలకు చెడుపుచేయదు. దీనిలో పదార్థపు ఏమాత్రము లేదు.
టాటా నేల్స్ డిపార్టుమెంటు 19-ఎ, వానియన్ వీధి, మదరాసు.
501 SPECIAL HOUSEHOLD SOAP
A TATA PRODUCT
ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ తాతాపురం & బొంబాయి.
1950

చీము పట్టకుండ చెడురక్తమును పోగొట్టుకొనుడు
జాంబక్ మంచి క్రిమి సంహారిణి
గాయమును అశ్రద్ధచేయుచో, అది విషమెక్కి గంటలకొలది బాధించును. మీగాట్లను, పుళ్లను జాంబక్ అయోట్ మెంటుతో యీబాధను నివారించుకొనవచ్చును. జాంబక్ నూనె మీ నరములలోనికి యింకి బాధను ఉపశమింపజేసి, వాపు తగ్గించి పుండ్లయందలి కల్మషపదార్థములను శుభ్రపర్చును. జాంబక్ మచ్చలేకుండా మాన్పును. మందులపర్తకు లందరు ఒకరూపాయి రూ 2-4/- లకు అమ్ముదురు. జాంబక్ సబ్బు ఒక రూపాయి, జాంబక్ పౌడరు ఒక్కరూపాయి.
ఏజెంట్లు:- మెసర్సు దాదా & కో పి.టి.మద్రాసు.
ZAM-BUK
ఎల్లప్పుడు జాంబక్ వాడుము. జంతువులక్రొవ్వు లేదు!

ఉచితము! ఉచితము! ఉచితము!
SAFFTY-FIRST/
No.9999
MADE AS AMERICAN
6 గుళ్ల రివాల్వర్లు
లైసెన్సు అవసరము లేదు
ఆటోమాటిక్ రిపీటర్
దొంగలను, అడవిమృగములను బెదిరించు ఆటోమాటిక్ రిపీటరు. ఎట్టికష్టము లేక ఆడపర్యాయములు ప్రేలును, నిజమైన రివాల్వరువలె బ్రహ్మాండమైన ధ్వని చేయును, ప్రేల్చునప్పుడు రవ్వలువచ్చును. అడవిమృగములను, పక్షులను బెదిరించుట కుపయోగపడును. లైసెన్సు అవసరము లేదు. ఉచితముగా 35 గుళ్లతో సహా నెం. 7777 వెల రు. 4/8/- ఉచితముగా 45 గుళ్లతో నెం. 8888 వెల రు.15/13/ ఉచితముగా 55 గుళ్లతో నెం. 9999 వెల రు 6/12/- కెరె వెయ్యిగుళ్లు రు. 3/ బెల్టు, కేసు రూ. 1/8/- నూనె రూ. 0-6-0 పోస్టేజి అధికము.
ఉచితము: ప్రతి పిస్టలుతోను మా లండన్ న్యూగోల్డు ఒక తులం, ఒక పాస్పీ న్యూటోకి లేదిగడియారం ఉచితంగా యివ్వబడును. ఒకేసారి రెండు పిస్టలులను కొనువారికి మూడు ఫ్రీ "న్యూటో" రిస్టువాచీలు, 3 తులముల లండన్ న్యూగోల్డు, పోస్టేజి ఉచితము. b (2-94)
AMERICAN PISTOL SUPPLIERS
"Halka No. 47". Ravi Road, LAHORE. (A.Pt.M.)

ఇనుకబస్తాలు, ఇటుకగోడలు
మీ ప్రాణములను కాపాడవచ్చును
లేనిచో
మీరు మావద్ద ఇన్సూరుచేసుకొనయడల
మీ ఆశ్రితులను మేము కాపాడుదుము.
ప్రస్తుతము వాచ్చు ప్రీమియం ఆక్కరలేకుండనే, సివిలియనుల జీవితములకు యుద్ధాపాయమునందు రక్షణ కలుగును.

చెల్లించిన క్లెయిములు	రూ. 26,00,00,000 లు మించినవి
అమలులోనున్న పాలిసీలు	రూ. 85,50,00,000 లకు దాటినది
1941 సం॥ స వత్సరాదాయము సుమారు	రూ. 5,00,00,000
నిధుల మొత్తము దాదాపు	రూ 30,00,00,000

ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్
స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.
బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. జి.టి. మద్రాసు. "గ్రేస్ విల్లా", స్టేవన్ రోడ్డు, గుంటూరు.

శ్రీ రత్నోదయ తైలం
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.